




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ








విజయవాడ VIJAYAWADA | సంపుటి : 25 Vol.No : 25 | సంచిక : 116 Issue No : 116 | ది. 7-8-2026 Date : 7-8-2026 | శుక్రవారం Friday | పేజీలు : 8 Pages : 8 | వెల : రూ.1/- Rs.1/-


# చేనేతలకు అండగా ప్రజా ప్రభుత్వం

## జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చీరాలలో నిధులు విడుదల చేయనున్న సీఎం

- 'నేతన్న సేవలో' పథకం కింద ఒక్కో కుటుంబానికి రూ.25 వేలు
- రూ.179 కోట్లతో 71,536 చేనేత కుటుంబాలకు లబ్ధి
- నేతన్న కుటుంబాలతో ముఖాముఖి కానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి, ఆగష్టు 6 (వార్తాప్రభ) :** నేతన్నల కుటుంబాలకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఇప్పటికే ఉచిత విద్యుత్, రాయితీలు, 50 ఏళ్లకే పింఛన్ అందిస్తూ దన్నుగా ఉంటోన్న ప్రభుత్వం... తాజాగా వారి సంక్షేమానికి మరో అడుగు ముందుకేసింది. నేతన్న సేవలో పథకం కింద ఒక్కో చేనేత కుటుంబానికి రూ.25 వేల చొప్పున ప్రభుత్వం జమ చేయనుంది. 7వ తేదీన '12వ జాతీయ చేనేత దినోత్సవం'ను పురస్కరించుకుని 'నేతన్న సేవలో' పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. ఈ పథకంలో భాగంగా అర్హత కలిగిన ప్రతి నేతన్న కుటుంబానికి రూ.25 వేల సాయం దక్కనుంది. రాష్ట్ర వ్యాప్తంగా 71,536 కుటుంబాలకు రూ.179 కోట్లను ప్రభుత్వం అందించనుంది. మేనిఫెస్టోలో హామీ ఇవ్వకపోయినా చేనేతల సంక్షేమాన్ని, వృత్తి వారసత్వాన్ని పరిరక్షించే లక్ష్యంతో సర్కారు సాయం అందిస్తోంది.



**చేనేత రంగం బలోపేతం దిశగా...** తాజాగా ప్రవేశపెడుతోన్న నేతన్న సేవలో పథకమే కాకుండా ఇప్పటికే అనేక విధాలుగా ప్రభుత్వం లబ్ధి చేకూరుస్తోంది. చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్‌కు 500 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందిస్తోంది. దీంతో 62,541 చేనేత కుటుంబాలు, 10,032 పవర్‌లూమ్ యూనిట్లకు ప్రయోజనం కల్పిస్తోంది. దీనికి ఏటా రూ.150 కోట్లు ఖర్చు కానుంది. అంతేకాకుండా 50 ఏళ్లు నిండిన 85 వేల మంది చేనేతలకు రూ.4 వేల చొప్పున ఏడాదికి రూ.420 కోట్లు ఖర్చు చేస్తోంది. 109 ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ ద్వారా రూ.79 కోట్లు అందించింది. ఉప్పాడలో ప్రత్యేక మౌలిక సదు-పాయాల ప్రాజెక్టు, మంగళగిరిలో హ్యాండ్లూమ్ పార్కుతో పాటు అమరావతిలోని శాఖమూరులో చేనేత, హస్తకళల మ్యూజియం కూడా ఏర్పాటు చేస్తోంది. విశాఖపట్నంలో రూ.4,200 కోట్ల పెట్టుబడితో సుస్థిర టెక్స్‌టైల్ రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటు కానుంది.

**ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన వివరాలు..** చీరాల నియోజకవర్గంలో పర్యటించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం ఉదయం 10.30 గంటలకు క్యాంప్ కార్యాలయం నుంచి బయలుదేరి వేటపాలెం మండలం కొత్తపేట గ్రామానికి 10.50 గంటలకు చేరుకుంటారు. 11.05 గంటలకు ప్రజావేదిక సభలో పాల్గొని ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 01.35 గంటలకు జాండ్రపేటలో చేనేతల వర్క్‌షాప్‌లో లబ్ధిదారులతో ముఖాముఖి అవుతారు. కొత్తపేటలో 04.10 గంటలకు టీడీపీ శ్రేణులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. సాయంత్రం 04.45 గంటలకు సీఎం క్యాంప్ కార్యాలయానికి చేరుకుంటారు.

# హస్తకళలకు సాంకేతిక వెలుగులు

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనతో ప్రత్యేక క్యూఆర్ కోడ్ విధానం మొదలు

- స్కాన్ చేస్తే చాలు.. కళాఖండం చరిత్ర చెప్పేస్తుంది... కళాకారుడి కష్టాన్ని వివరిస్తుంది..
- నకిలీ ఉత్పత్తుల నిరోధానికీ ఉపయోగం



**విజయవాడ,ఆగష్టు 6 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ హస్తకళలకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావాలన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచనలకు అనుగుణంగా లేపాక్షి ప్రత్యేక కార్యాచరణ మొదలుపెట్టింది. దీనిలో భాగంగా ప్రతి కళాఖండం, కళారూపం పూర్తి వివరాలు తెలిసేలా, దాన్ని రూపొందించిన కళాకారుడికి తగిన గుర్తింపు లభించేలా వాటి పూర్తి వివరాలను తెలుసుకునేలా ప్రత్యేక క్యూఆర్ కోడ్ వ్యవస్థ తీసుకురావాలని పవన్ కళ్యాణ్ ఇటీవల నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ హస్తకళా మహోత్సవం సందర్భంగా సూచించారు. పవన్ కళ్యాణ్ దిశానిర్దేశంతో ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ కేవలం నెల రోజుల వ్యవధిలో దేశంలో తొలిసారిగా హస్తకళలకు క్యూఆర్ కోడ్ వేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది.

**ఒక్క స్కాన్‌తో పూర్తి వివరాలు..** కళ- ఉత్పత్తి- వివరాలు ప్రతిపాదికన ఈ క్యూఆర్ కోడ్ విధానాన్ని తీసుకొచ్చారు. కొనుగోలుదారులు వస్తువుపై ఉన్న కోడ్‌ను మొబైల్‌తో స్కాన్ చేస్తే ఆ కళాఖండానికి సంబంధించిన పూర్తి వివరాలను సెకన్లలో తెలుసుకోవచ్చు. ఆ వస్తువు చరిత్ర, సాంస్కృతిక విశిష్టత, తయారు చేసిన కళాకారుడి పేరు, వారి నైపుణ్యం, తయారు చేయడానికి వారు పడిన కష్టం, ఉపయోగించిన ముడిసరుకు, తయారీకి పట్టిన సమయం, వస్తువు కొలతలు వంటి వివరాలతోపాటు, దానికి భౌగోళిక గుర్తింపు లేదా ఒక జిల్లా--ఒక ఉత్పత్తి గుర్తింపు ఉందా అనే సమాచారం కూడా అందుబాటులో ఉంటుంది.

**దశలవారీగా విస్తరణ..** మొదటి దశలో రాష్ట్రంలోని విభిన్న సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలిచే 8 ఐకానిక్ హస్తకళా ఉత్పత్తులకు క్యూఆర్ కోడ్ ప్రొఫైల్స్‌ను అధికారులు కేటాయించారు. బొబ్బిలి వీణతోపాటు, సంపూర్ణ రామాయణం, మహాభారతం, శ్రీ కృష్ణలీలా, మత్స్యావతారం కలంకారి పెయింటింగ్స్, అలాగే సవర ఆదివాసి పెయింటింగ్స్ ఉన్నాయి. త్వరలోనే రాష్ట్రంలోని అన్ని హస్తకళా ఉత్పత్తులు, కళాకారుల క్లస్టర్లకు ఈ విధానాన్ని విస్తరించేందుకు చర్యలు చేపట్టారు. ఈ వినూత్న కార్యక్రమం ద్వారా నకిలీ ఉత్పత్తులకు అడ్డుకట్ట పడటంతోపాటు, ఏపీ హస్తకళలకు ప్రపంచ మార్కెట్‌లో మరింత గుర్తింపు లభించి, కళాకారుల ఆదాయం పెరిగే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు.

# సీఎంఆర్ఎఫ్ ద్వారా నియోజకవర్గానికి రూ.22.88 కోట్ల ఆర్థిక సాయం

## ---మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



**మైలవరం,ఆగష్టు 6 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మైలవరం నియోజకవర్గ ప్రజలకు వైద్య చికిత్సల కోసం రూ.22,88,06,349 ఆర్థిక సాయం మంజూరైనట్లు మైలవరం ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు గురువారం మీడియాకు ఓ ప్రకటనలో విడుదల చేశారు. పేదల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి సహాయనిధి పూర్తి భరోసాగా నిలుస్తోందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు వైద్య చికిత్సల అనంతరం రియంబర్స్‌మెంట్ చెక్కులు మరియు చికిత్సకు ముందుగానే ఆసుపత్రులకు నేరుగా చెల్లించే లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ ఓ సి) రూపంలో రికార్డు స్థాయిలో నిధులు విడుదల అవుతున్నాయని పేర్కొన్నారు. తాజాగా విడుదలైన నిధుల్లో 47 సీఎంఆర్ఎఫ్ రీయింబర్స్‌మెంట్ చెక్కుల ద్వారా రూ.43,60,817లు, అలాగే 96 ఎల్ఓసీల ద్వారా రూ.1,89,65,413లు మంజూరయ్యా యని తెలిపారు.మొత్తం 143 మంది లబ్ధిదారుల కు రూ.2,33,26,230 ఆర్థిక సాయం అందినట్లు వెల్లడించారు.మండలాల వారీగా విడుదలైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల్లో మైలవరం మండలానికి అత్యధికంగా 17 చెక్కుల ద్వారా రూ.11,22,209లు, ఇబ్రహీంపట్నం మండలానికి 10 చెక్కుల ద్వారా రూ.8,54,264లు, జి.కొండూరు మండలానికి 9 చెక్కుల ద్వారా రూ.6,77,575లు, విజయవాడ రూరల్ మండలానికి 7 చెక్కుల ద్వారా రూ.14,86,337లు, రెడ్డిగూడెం మండలానికి 4 చెక్కుల ద్వారా రూ.2,20,432లు మంజూరైనట్లు వివరించారు. పేద ప్రజలకు ఆర్థిక ఇబ్బందులు చికిత్సకు అడ్డంకిగా మారకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ను మరింత సమర్థవంతంగా అమలు చేస్తోందని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు.ప్రజలకు అవసరమైన సమయంలో తన కార్యాలయం ద్వారా సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసీ దరఖాస్తులను వేగంగా పరిష్కరించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నా మని తెలిపారు.దీంతో అనేక మంది నిరుపేదలు సకాలంలో వైద్య సేవలు పొందుతూ ఆరోగ్యవం తమైన జీవితాన్ని కొనసాగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

# వేలం ప్రకటన

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

E. P. No.90 / 2025
in
O.S.No. 407 / 2019

Between :
కరెడ్ల ఉమామహేష్ --------D. Hr

మరియు

1.బూర కృష్ణకుమారి
2) బూర నాగరాజు --------J. Drs

పై నెంబరు డిక్రీ బాకీని రాబట్టుకునే నిమిత్తం J. Drs యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలోగల యీదిగువ షెడ్యూలు దాఖలాఆస్థిని ది. 24-08-2026న ఉదయం గం. 10.30 ని.ల నుండి పై కోర్టు వారి యెదుట వేలం వేయబడును. కావున పాడుకొనదలచినవారు సదరు వేలం పాటలో పాల్గొని వేలం షరతులకు లోబడి పాట పాడుకొనవచ్చును.

**షెడ్యూలు :**

కృష్ణా జిల్లా, మచిలీపట్నం సబ్ రిజిస్ట్రారు వారియిలాకా మచిలీపట్నం టౌన్, ఉల్లింగిపాలెం, మున్సిపల్ వార్డు నెం. 30 (R.S.No. 254,బందరు ఈస్ట్ రెవిన్యూ వార్డు నెం. 3) D. No. 30/684 లో గల చ. గ. 100లు లేదా చ. మీ. 83.60లు నందు గల RCC బిల్డింగ్ నకు హద్దులు :- **తూర్పు :** బుర్రా రామస్వామి ఇల్లు, స్థలం - 30అడుగులు, **దక్షిణం :** జాయింటు మార్గం - 30 అడుగులు, **పడమర:** రోడ్డు -30 అడుగులు , **ఉత్తరం:** P.మార్తమ్మ ఇల్లు, స్థలం -30 అడుగులు. యీ హద్దుల మధ్య చ. గ. 100లు లేదా చ. మీ. 83.60లు నందు పై డోర్ నెం. గల RCC బిల్డింగ్, కరెంటు సర్వీస్, మీటర్ డిపాజిట్ వగైరా కరెంటు సర్వీస్ నెం. 55396 అన్ని ఇన్స్ట్రుమెంట్స్ తో సహా.

D.Hr విలువ : Rs. 5,00,000/-
అమీనా విలువ : Rs. 12,00,000/-
మార్కెట్ విలువ : Rs. 4,47,000/-

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

**S.S.S.సాయిబాబు**
**P.ఉమాగిరి**
D. Hr తరపున అడ్వకేట్స్
మచిలీపట్నం

# డీఎస్సీ అక్రమాలపై తొలి రోజు రిలే నిరాహార దీక్ష విరమణ

## డీఎస్సీ స్కాంపై సీబీఐ విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి -- తన్నీరు నాగేశ్వరరావు



**జగ్గయ్యపేట,ఆగష్టు 6 (వార్తాప్రభ) :** రాష్ట్రవ్యాప్తంగా డీఎస్సీ నియామకాలలో చోటుచేసుకున్న అవకతవకలు, నిరుద్యోగ భృతి అమలు, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షల్లో భాగంగా జగ్గయ్యపేట పట్టణం ఆధ్వర్యంలో నిర్వహించిన తొలి రోజు దీక్ష గురువారం సాయంత్రం విరమించారు. జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు విద్యార్థులు, నిరుద్యోగ యువత, పార్టీ నాయకులతో కలిసి దీక్షలో పాల్గొన్నారు.సాయంత్రం మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజున్నిసా , నియోజకవర్గ అంగన్‌వాడీ విభాగ అధ్యక్షురాలు దారావత్ శ్యామల , జిల్లా మహిళా కార్యవర్గ సభ్యురాలు ఆదూరి సుజాత దీక్షలో పాల్గొన్న వారికి నిమ్మరసం అందించి తొలి రోజు సాయంత్రం 5:00 గంటలకు రిలే నిరాహార దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా డీఎస్సీ అక్రమాలకు వ్యతిరేకంగా ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగ యువత స్వచ్ఛందంగా ముందుకు రావడం కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న తీవ్ర వ్యతిరేకతకు నిదర్శనమని అన్నారు. జగ్గయ్యపేట పట్టణం ఆధ్వర్యంలో జరిగిన తొలి రోజు దీక్షకు లభించిన విశేష స్పందన ప్రభుత్వ వైఫల్యాలను స్పష్టంగా తెలియజేస్తోందని పేర్కొన్నారు. రేపు ఆగస్టు 7, 8 తేదీల్లో నియోజకవర్గంలోని వివిధ మండలాల ఆధ్వర్యంలో జగ్గయ్యపేట పాత మున్సిపల్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని తెలిపారు. ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. డీఎస్సీ నియామకాలలో ముఖ్యంగా స్పోర్ట్స్ కోటాలో జరిగిన అవినీతి, అక్రమాలపై స్వతంత్రంగా సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీ, అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## మహారాజశ్రీ అవనిగడ్డ సివిల్ జడ్జి సీనియర్ డివిజన్ వారి కోర్టులో

Sop No : 3/26

Between :
కోక్కిలిగడ్డ మాధవి ------పిటిషనర్

And

Nil ------రెస్పాండెంట్

మోపిదేవి మండలం, కొక్కిలిగడ్డ గ్రామ కాపురస్థురాలు కొక్కిలిగడ్డ బ్రహ్మానందం గారి భార్య రాజ్యలక్ష్మి గారి పేరున స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మోపిదేవి బ్రాంచ్ లో A/c No.43440306674 లో Turm Deposit రూ.1,00,000/-లు (అక్షరాల ఒక లక్ష మాత్రమే) ను ఆమెకు వారసులు లేనందున సదరు సోమ్మును వడ్డీతో సహా తీసుకొనుటకు కొక్కిలిగడ్డ రామకృష్ణరావు గారి భార్య మాధవి Succession సర్టిఫికేట్ కొరకు పైకోర్టులో పిటిషన్ దాఖలు చెయ్యగా సదరు పిటిషన్‌పై ఎవరికైన ఆక్షేపణలు ఉన్న యెడల ది.17-8-2026వ తేదిన పై కోర్టు వారి ఎదుట వ్యక్తిగతంగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొగలరు. లేనియెడల పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది : 17-08-2026

ఇట్లు
**MATHI VENKATESWARA RAO**
పిటిషనర్ తరపు న్యాయవాది
అవనిగడ్డ
సెల్ : 9440368858

## నోటీసు

**In the court of the II Addl. civil judge ( junior Division) at Vijayawada**
**O.S No: 1278/2021**
**Between:-**
**Yerrajerla Antarvedi ...Plaintiff**
**AND**
**Katla Venugopal Reddy ...Defendant**
**To,**
**Katla Venugopal Reddy. S/o Late Subbareddy, Hindu aged 50 years, R/o D.No: 2-108, Chimudupadu Village &Post, Kollipara Mandal, GUNTUR.Dt - 522304.**

పై నెంబరు నందు దావాలో వాది కి రావలసిన బాకీ ని రాబట్టు కొనుటకు మీ పై కోర్టు లో దావా దాఖలు చేసినారు. మీకు ఎన్నిసారు శ్రీకోర్టువారు సమన్లు పంపిన తీసుకొనకుండా త్రిప్పి పంపిన కారణంగా ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేస్తూ మీ హజరు నిమిత్తం ది. 03-09-2026నకు వాయిదా వేసినారు. సదరు వాయిదా తేదిన ది. 03.09.2026వ తేదిన ఉదయం గం|| 10:30ని|| లకు శ్రీకోర్టు వారి ఎదుట స్వయముగా గాని, మీ తరువున న్యాయవాది గారి ద్వారా గాని, హజరై అభ్యంతరములు తెలియ జేయు గలరు లేని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించెదరు.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం //
వాయిదా తేది: 03/09/2026
ఇట్లు
వై.యస్.వి ప్రతాప్ , అడ్వకేట్,
గవర్నరుపేట, విజయవాడ-2
సెల్ ఫోన్: 9246412191

# మన్నారుపోలూరు పాఠశాలకు రూ.42 లక్షల అభివృద్ధి వరం

## - శ్రీసిటీ ఐసాన్ పరిశ్రమ చేయూత



**తిరుపతి,ఆగష్టు 6 (వార్తాప్రభ) :** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం మన్నారుపోలూరు జడ్పీ ఉన్నత పాఠశాల అభివృద్ధికి శ్రీసిటీకి చెందిన ఐసాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమం ద్వారా రూ.42 లక్షల విలువైన మౌలిక వసతులను అందించింది. శ్రీసిటీ ఫౌండేషన్ సహకారంతో చేపట్టిన ఈ అభివృద్ధి పనులను గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు కింద నూతన గ్రంథాలయ భవనం నిర్మాణం, తరగతి గదుల మరమ్మతులు, ఆర్వో తాగునీటి ప్లాంట్ ఏర్పాటు, సేఫ్టీ గ్రిల్స్, విద్యార్థులకు అవసరమైన ఫర్నిచర్, పాఠశాల ఆవరణలో పచ్చదనం పెంపు వంటి పలు అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఐసాన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ యసునోరి సకౌయే, ప్లాంట్ హెడ్ యుయిచా టోమిటా, శ్రీసిటీ ఫౌండేషన్ డైరెక్టర్ (సీఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్ పాల్గొని నూతన వసతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా యసునోరి సకౌయే మాట్లాడుతూ, శ్రీసిటీ పరిసర ప్రాంతాల అభివృద్ధికి తమ సంస్థ సీఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా నిరంతరం సేవలు అందిస్తోందని తెలిపారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి సమాజాభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు. శ్రీసిటీ ఫౌండేషన్ డైరెక్టర్ నిరీషా సన్నారెడ్డి మాట్లాడుతూ, పరిశ్రమల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మె-రుగుపరుస్తూ విద్యార్థుల నమోదు, విద్యా ప్రమాణాల పెరుగుదలకు కృషి చేస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో కూడా విద్య, సుస్థిర అభివృద్ధి రంగాల్లో సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలకు ఐసాన్ సంస్థ అందించిన సహకారం అభినందనీయమన్నారు. సత్యవేడు, వరదయ్యపాలెం, సూళ్లూరుపేట, తడ మండలాల్లో శ్రీసిటీ ఫౌండేషన్, పరిశ్రమలు విద్యాభివృద్ధికి అందిస్తున్న సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్ రెడ్డి ఐసాన్ సంస్థ, శ్రీసిటీ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రతిభావంతులకు బహుమతుల ప్రదానం, మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఐసాన్ పరిశ్రమ ప్రొడక్షన్ కోఆర్డినేటర్ తొషిహిరో సనో, హెచ్ఆర్ జనరల్ మేనేజర్ గోపాల్, జనరల్ మేనేజర్ (మ్యానుఫ్యాక్చరింగ్) దేవనాదన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, శ్రీసిటీ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# దస్తావేజు పోయిన ప్రకటన

సంగేపు వెంకాయమ్మ, తండ్రి సంగేపు వెంకటేశ్వరరావు, వయస్సు 42 సంవత్సరాలు, నివాసం: శివాలయం వీధి, కందకం బజార్, విస్సన్నపేట పోస్టు & మండలం, ఎన్టీఆర్ జిల్లా తెలియజేయునది ఏమనగా, విస్సన్నపేట మండలం, విస్సన్నపేట గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెం. 407-6లో గల 137.5 చ.గజాల ఖాళీ స్థలమునకు సంబంధించిన అసలు రిజిస్టర్డ్ అమ్మకపు దస్తావేజు, విస్సన్నపేట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ నెం. 2110/2019, తేది: 02-05-2019 ప్రకారం నా పేరుపై రిజిస్టర్ చేయబడినది. పై అసలు రిజిస్టర్డ్ దస్తావేజు 30-07-2026 తేదీన విస్సన్నపేటలోని మా ఇంటి నుండి జిరాక్స్ సెంటర్‌కు వెళ్తున్న సమయంలో పోయినది. దానిని ఎంత వెదికినప్పటికీ ఇప్పటివరకు లభించలేదు. కావున, పై దస్తావేజు ఎవరికైనా దొరికినట్లయితే లేదా దాని గురించి ఏవైనా వివరాలు తెలిసినట్లయితే, దయచేసి నన్ను సంప్రదించగలరు.

ఇట్లు : **సంగేపు వెంకాయమ్మ**
D/o సంగేపు వెంకటేశ్వరరావు, సెల్: 8522901843

# మున్సిపల్ ఎన్నికలకు బీజేపీ కార్యకర్తలు సిద్ధం కావాలి



**ఇబ్రహీంపట్నం,ఆగష్టు 6 (వార్తాప్రభ) :** మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్నందున కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని బీజేపీ జిల్లా ఐటీ కన్వీనర్ తుమ్మల శ్రీకుమార్ అన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఆదేశాల మేరకు కొండపల్లి బీజేపీ కార్యాలయంలో గురువారం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 10 నుంచి 14 వరకు జరగనున్న హర్ ఘర్ తిరంగా ర్యాలీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. బూత్ కమిటీల ద్వారా ప్రజా సమస్యలను గుర్తించి వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. సమావేశానికి బీజేపీ పట్టణ అధ్యక్షురాలు తమ్మినేని మాధురి అధ్యక్షత వహించారు. బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శులు దాము భవాని, సేనాపతి నాగమణి, నగీనా, తిరుపతమ్మ, స్వాతి, కృష్ణమోహన్, సత్యవతి, యుగంధర్, పరమేష్, వెంకట రమణ, నరసింహారావు, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కొలికపూడి ని మర్యాదపూర్వక కలిసిన ఏసిపి



**తిరువూరు,ఆగస్టు 6 (వార్తాప్రభ) :** మైలవరం ఏసీపీగా నూతన బాధ్యతలు స్వీకరించిన శ్రీ పెరవల్లి రామచంద్రరావు ఈరోజు తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు నూతన ఏసీపీ పెరవల్లి రామచంద్రరావు కి శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తిరువూరు నియోజకవర్గంలోని శాంతిభద్రతల పరిస్థితులు, ప్రజల భద్రత, పోలీసు–ప్రజల సమన్వయం, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ తదితర అంశాలపై ఇరువురు కాసేపు చర్చించారు.ప్రజలకు సమర్థవంతమైన పోలీసు సేవలు అందించేందుకు, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖతో సంపూర్ణ సమన్వయంతో పనిచేస్తామని శాసనసభ్యులు పేర్కొన్నారు. ఈ మర్యాదపూర్వక సమావేశం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.ఈ సమావేశంలో శాసనసభ్యులు వారి కార్యాలయ సిబ్బంది, తిరువూరు పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## ఫోన్ వినియోగదారులకు జాగ్రత్త అవసరం - ఏసీపి రామచంద్ర రావు





**విస్సన్నపేట,ఆగస్టు 6 (వార్తాప్రభ) :** సైబర్ క్రైమ్ పట్ల అవగాహన ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరికి ఉండాలని వాహనదారులందరూ హెల్మెట్ వాడాలని గంజాయి వినియోగం ప్రమాదమని ఎసిపి రామచంద్రరావు వికాస్ ఫార్మసీ ప్రాంగణంలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రేమ వివాహాలు చేసుకునేవారు ఆర్థిక భరోసా ఉండాలని జులాయిలు పోకిరిలు చెప్పే మాటలు విని ప్రేమించి పెళ్లి చేసుకునేందుకు ఆడబిడ్డలు మోసపోవద్దని సినిమాలు టీవీ సీరియల్స్ చూసి మరీ మోసపోవద్దు అన్నారు. టీనేజ్ యువత ప్రేమ పేరుతో తల్లిదండ్రులకు చెడ్డపేరు తేవద్దన్నారు. ప్రతి ఒక్కరూ లైఫ్ లో సెటిల్ అవ్వాలని కోరుకోవాలని ఇష్టంగా చదువుకొని లక్ష్యాలు సాధించాలని ఆర్థిక అభివృద్ధి జరిగినప్పుడే జీవితం సంతోషంగా ఉంటుందన్నారు. తిరువూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గిరిబాబు, ఎస్ఐ అర్జున రాజు వికాస్ విద్యాసంస్థల అధినేత నరేడ్ల నర్సిరెడ్డి, ఎస్ఐ రాజు తదితరులు పాల్గొన్నారు.

## లంపి స్కిన్ వ్యాధి నివారణకు ఆవులకు వ్యాక్సినేషన్



**హనుమాన్ జంక్షన్,ఆగస్టు 6 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం వీరవల్లి పశు వైద్యశాల పరిధిలోని సుమారు ఆరు గ్రామాల్లో 300 ఆవులు, ఆవు దూడలకు లంపి స్కిన్ వ్యాధి నివారణ వ్యాక్సిన్ వేస్తున్నట్లు పశువైద్య అధికారి డాక్టర్ అభిలాష్ తెలిపారు. గతంలో లంపి స్కిన్ వ్యాధి కారణంగా అనేక పశువులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యాయని, ఈసారి ముందస్తు జాగ్రత్త చర్యగా ప్రభుత్వం వ్యాక్సిన్లను పశువైద్య శాఖకు అందజేసిందని ఆయన పేర్కొన్నారు. వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు ఈ ప్రత్యేక వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యశాల అటెండర్ శ్యామల పాల్గొన్నారు. రైతులు తమ పశువులకు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించుకోవాలని డాక్టర్ అభిలాష్ సూచించారు.

## పిల్లల ఆరోగ్యానికి తల్లిపాలే శ్రేయస్కరం

### –పట్టణ ఆరోగ్య కేంద్ర సి.వో. వి.రామారావు



**గుడివాడ,ఆగస్టు 6 (వార్తాప్రభ) :** పిల్లల ఆరోగ్యానికి ఎదుగుదలకు తల్లిపాలే శ్రేయస్కరమని బాపూజీనగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సి.వో. వి రామారావు అన్నారు. స్థానిక 17వ వార్డు ప్రాథమిక పాఠశాల నందలి అంగన్‌వాడీ సెంటరులో గురువారం జరిగిన తల్లిపాలు వారోత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం ద్వారా బిడ్డకే కాకుండా తల్లి ఆరోగ్యానికి కూడా ఎంతో శ్రేయస్కరమని పేర్కొన్నారు. అంగన్‌వాడీ సూపర్‌వైజరు బి.కె.డి భవాని మాట్లాడుతూ బిడ్డ పుట్టిన అరగంట లోపే తల్లిపాలు త్రాగించడం ద్వారా శిశుమరణాలను 90 శాతం తగ్గించవచ్చున్నారు. అనంతరం ఇద్దరు చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల తరపున వార్డు జనసేన పార్టీ ఇన్ఛార్జి షేక్ మీరాషరీఫ్, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్కూలు టీచర్స్, ఎ.ఎన్.ఎమ్ లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కుటుంబం వైసీపీ పార్టీ ఆయనకు ప్రాణం

### నివాళులర్పించిన తిరువూరు నియోజకవర్గ వైసీపీ పెద్దలు



**విస్సన్నపేట,ఆగస్టు 6 (వార్తాప్రభ) :** చింతల భాస్కర రెడ్డి మాస్టారు నేడు మన మధ్యన లేకపోయిన వైయస్సార్ కుటుంబం అన్న వైసీపీ పార్టీ అన్న ఆయనకు ఎనలేని అభిమానమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లగట్ల స్వామిదాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డిలు తమ అనుబంధాన్ని తెలియజేశారు. తొలుత ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. తనకు ఎడ్యుకేషన్ పొలిటిక్స్ హెల్త్ తదితర విషయాలలో ఎన్నో ఎన్నెన్నో సలహాలు ఇచ్చే వారని ఆయనతో తనకున్న అనుబంధం మరపురానిదని మరిచిపోయేది కాదని వైసీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి తెలియజేశారు. భాస్కర రెడ్డి మాస్టారు మన మధ్య లేకపోయిన ఆయన ఆశీస్సులు ఉదయించే సూర్య భాస్కరుడు కిరణాలవలె వైసీపీ పార్టీకి ఎల్లవేళలా ఉంటాయన్నారు. తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జి నల్లగట్ల స్వామి దాసు మాట్లాడుతూ ఆయన విశ్రాంతి ఉద్యోగి అయిన యువకులు వలె చింతల ప్రసాద ప్రసాద రెడ్డి తో కలిసి అన్ని కార్యక్రమాలకు చురుకుగా హాజరయ్యేవారని పార్టీకి ఓటు బ్యాంకు అందించే విషయంలో తన ముద్ర ఉండేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏ కొండూరు మండల వైసీపీ సీనియర్ నాయకులు నరేడ్ల వీరారెడ్డి, డి దామోదర రెడ్డి, శిరసాని ప్రకాష్, ఎంపీపీ గద్దల మల్లయ్య, మాజీ వైస్ ఎంపీపీ అప్పిరెడ్డి, తిరువూరు నియోజకవర్గ యూత్ నాయకులు దేశిరెడ్డి శ్రీనివాస రెడ్డి, తిరువూరు వైసిపి టౌన్ పార్టీ అధ్యక్షుడు రేగళ్ల మోహన్ రెడ్డి,పి లక్ష్మయ్య, ఎన్ వి కుటుంబరావు, తానంకి రాంబాబు, జయకర్, ముంగా జయరాజు, ఏకే రావు, సాదు పాటి కోటేశ్వరరావు, సానశీ సతీష్,విక్రమ్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి పై గూడూరులో వైసీపీ రిలే నిరాహార దీక్ష..

### ● నీరు ఇవ్వని పక్షాన మహా పాదయాత్రకు సిద్ధం ఉప్పాల రాము





**పెడన,ఆగస్టు 6 (వార్తాప్రభ) :** రైతంగానికి సాగునీరు ఇవ్వకపోతే మహా పాదయాత్రకు సిద్ధమని వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి ఉప్పాల రాము ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సాగునీటి కోసం గురువారం నాడు గూడూరు ప్రధాన సెంటర్ లో రిలే నిరాహార దీక్షను ఆయన ప్రారంభించారు. ఈ దీక్షలో కృష్ణాజిల్లా జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక కూడా పాల్గొన్నారు. రాము మాట్లాడుతూ జూన్ 29 తారీఖున ఈ కూటమి ప్రభుత్వం ఏరువాక అని కార్యక్రమం ఎంతో అంగరంగ వైభవముగా కార్యక్రమం చేశారు రైతులందరినీ కూడా ఆకుమడులు పోసుకోవచ్చు ఎదలు జల్లుకోవచ్చు అని సందేశం ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వంపై నమ్మకం ఉంచి ఏరువాకకు ముందే విత్తనాలు కూడా సబ్సిడీకి అందించారు. నెత్తిమీద పిడుగు వేసినట్టుగా ఈ రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు జులై 18 వ తారీఖున ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి తాగడానికి మాత్రమే నీరు ఇస్తున్నాము సాగు నీటికి నీరు లేదు అని చెప్పారు ఒక బాధ్యత గల మంత్రి ఇలా చెప్పొచ్చా అని రాము ప్రశ్నించారు.... ప్రభుత్వం స్పందించకపోతే పెడనలో భారీ ర్యాలీ నిర్వహిస్తా అలాగే అప్పటికి కూడా కళ్ళు తెరవకపోతే పల్లిపాలెం వద్ద నుంచి గుడ్లవల్లేరు వరకు రైతులు తరఫున మహా పాదయాత్ర మొదలు పెడతాను లేదు అప్పటికి కళ్ళు తెరవలేదు అంటే మల్ల పల్లిపాలెం వద్ద నుంచి ప్రకాశం బ్యారేజ్ దాకా నడుస్తా అప్పటికి కూడా కళ్ళు తెరవకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తా అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంఘ మధుసూదన్ రావు జడ్పీటిసి వేముల సురేష్ బాబు మండల వైసీపీ అధ్యక్షుడు రైతులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# నియమించిన రోజే తొలగింపు

### ● గంటల వ్యవధిలోనే మారిన జనసేన నాయకుడి జాతకం

### ● ఏపీ ఎన్ ఆర్ టీ టెక్సాస్ రాష్ట్ర కోఆర్డినేటర్ గా చిగిలిశెట్టి నియామకం నిలుపుదల



**పెడన,ఆగస్టు 6 (వార్తాప్రభ) :** రాజకీయంగా పదవీ యోగం ఉండాలంటే రాసిపెట్టి ఉండాలన్నది సామెత. పదవీ యోగం అందరికీ ఉండదు. యోగం లేకపోతే చేతికి అంది కూడా జరిపోతుంది.జనసేన నాయకుడు చిగిలిశెట్టి ప్రసాద్ విషయంలో ఈ అక్షరాల ఇలానే జరిగింది. పాపం ప్రసాద్ అంటున్నారందరు. ఏపీ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ కి కో ఆర్డినేటర్ గా ప్రసాద్ ను ఏపీ ప్రభుత్వం గురువారం నియమించింది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు కూడా వెలువడ్డాయి. అమెరికాలోని టెక్సస్ రాష్ట్రానికి కోఆర్డినేటర్ గా నియమితులైన చిగిలి శెట్టి ప్రసాద్ నియామకం ను గంటల వ్యవధిలోనే నిలిపివేశారు. ఆయనది పెడన మండలం నడుపూరు గ్రామం. నియమించిన రోజే తొలగించడం విశేషం. .కూటమి ఐక్యత కు విరుద్ధంగా ఆయన పాలు వేదికల ద్వారా వ్యాఖ్యలు చేసారని ఆరోపణ. ఈ వ్యాఖ్యలే ఆయన కొంప ముంచాయి.పదవి నిలుపుదలకు దారితీసాయి. సోషల్ మీడియా లో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆయన చేసిన పోస్టులు టీడీపీ కార్యకర్తలు జనసేన నుండి కూడా వ్యతిరేకత తెచ్చిపెట్టాయి.పార్టీ నియమాలకు లోబడి కష్టపడిన జనసేన కార్యకర్తలనుండి తీవ్ర వ్యతిరేకత రావడంతో అతని నియామకాన్ని నిలిపివేసిన నిలిపివేశారు.గత కొద్ది కాలంగా ఏపీ ఎన్ ఆర్ టీ కమిటీ నియామకాలు విమర్శలకు గురిఅవుతున్న విషయం తెలిసిందే.

# కలలో కూడా అనుకోలేదు ఇలా జరుగుతోందని!



**విస్సన్నపేట,ఆగస్టు 6 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో కోనేరు వద్ద ఏర్పాటు చేయు జిమ్ ప్రాంగణంలో స్వాతంత్ర దినోత్సవ ఉత్సవ మహోత్సవ కార్యక్రమాలలో భాగంగా జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో చిన్న రాట్నాలు తెలియజేశారు. 50 లక్షల రూపాయలతో వి బి జి రామ్ జి నిధులతో నిర్మించనున్న సర్వాంగ సుందర కోనేరు పునర్ నిర్మాణంతోపాటు సోలార్ పవర్ లైట్లు జిమ్ సెంటర్ వాకింగ్ ట్రాకర్ తదితరాలను ఏర్పాటు చేయటంతో పాటు వాకింగ్ ట్రాకర్ నిర్మాణం జరగటం నభూతోనభవిష్యతి అన్న చందంగా గతంలో ఎప్పుడూ ఎవరూ ఊహించని విధంగా జరుగుతున్న నిర్మాణాలు విద్యల పేట విస్సన్నపేటకు మరి ఒక రాజ మకుటం అలంకరించినట్లేనని సర్వత్రా అనుకుంటున్నారు. ఆగస్టు 15వ తేదీ జండా ఆవిష్కరణ కార్యక్రమం విస్సన్నపేట చరిత్రలో మరో అధ్యాయంనకు నాంది అని కొసమెరుపుగా చెప్పుకుంటున్నారు. లలిత సూపర్ బజార్ పార్ట్నర్ కే రామకృష్ణ కృషి పట్టుదల కోనేరు నవ్య నిర్మాణంనకు దర్పణం అని లీడర్షిప్ కు క్యారాఫ్ అడ్రస్ అని ప్రత్యేక ప్రశంసలు అందుకుంటున్నారు.

# ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని ఆదర్శంగా తీసుకోండి

### --- జాతీయ చెస్ క్రీడాకారుడు ఉపాధ్యాయులు జె ఎమ్ శివ ప్రసాద్



**గిద్దలూరు ,ఆగస్టు 6 (వార్తాప్రభ) :** మార్కాపురం జిల్లా, గిద్దలూరు మండలంలోని, ఎన్ బయనపల్లె ఎంపీయుపి స్కూల్ ప్రధానోపాధ్యాయులు షేక్ మహబూబ్ భాష అధ్యక్షతన ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటాన్ని ప్రధానోపాధ్యాయులు వారికి అందించిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్, బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు మరియు జి హెచ్ ఆర్ ఏ సి సి పి సి ఐ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వారు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు అందించారు. అనంతరం జాతీయ చెస్ క్రీడాకారుడు ఉపాధ్యాయులు జె ఎమ్ శివప్రసాద్ మాట్లాడుతూ మన ప్రాంతం లో ఆంగ్లేయుల మీద విరోచితంగా పోరాటం చేసినటువంటి ధైర్యవంతుడు ప్రజలను మొద్దు నిద్ర నుండి లేపిన యువకుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన పోరాటం ఆయన యొక్క ధైర్య సాహసాలను విద్యార్థిని విద్యార్థులకు తెలియచేస్తూ ఆయనను ఆదర్శంగా తీసుకొని ఎక్కడ అన్యాయం జరిగిన అవినీతి జరిగిన ఎదిరించే స్థాయికి ఎదిగి అందరూ మంచి విద్యార్థిని విద్యార్థులుగా తయారు కావాలని పిలుపునిచ్చారు. మంచి గుణం కలిగినటువంటి వ్యక్తులతో స్నేహం చేసిన యెడల మనం కూడా మంచి గుణం కలిగిన వారిగా తయారు కావడమే కాకుండా ఇతరులకు ఆదర్శంగా నిలుస్తామన్నారు. మన గిద్దలూరు కొత్తకోట నరవ కంభం ప్రాంతంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి బృందం తిరిగి ఆంగ్లేయులను ఎదిరించిన విషయం అందరికీ తెలిసినదే ఇది చరిత్ర చెబుతున్నటువంటి రోజులని తెలిపారు చరిత్రను ఎప్పుడు కూడా తెలుసు కోవాల్సిన అవసరం మనం చెప్పడం భావితరాలకు ఎంతైనా ఉందన్నారు. అనంతరం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటాన్ని అందించిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగ టీచర్ బి యస్ నారాయణరెడ్డిని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని శాలువాతో సత్కరించారు బి యస్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన గొప్ప కార్యక్రమాన్ని ఆంగ్లేయులను ఎదిరించిన తీరును విద్యార్థులకు వివరించాల్సిన బాధ్యత మన మీద ఉందని తెలిపారు అలాగే ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సత్కరించినందుకు బి యస్ నారాయణ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు చిలకల లక్ష్మీ సుధా, చిలకల రమాదేవి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో సీతమ్మ తల్లికి ఆషాఢ సారె సమర్పణ



**కోడూరు, ఆగస్టు 6 (వార్తాప్రభ) :** ఆషాఢ మాసం సందర్భంగా కోడూరు శివారు నరసింహపురం గ్రామం లోని సీతారాముల కోవెల నందు కొలువుదీరిన సీతమ్మ తల్లి కి గ్రామస్తులు భక్తిప్రవక్తులతో ఆషాఢ సారెను సమర్పించారు. గురువారం గ్రామ మహిళలు, భక్తులు పసుపు, కుంకుమ, చీర, రవిక, పూలు, పళ్ళు, పిండి వంటలు, స్వీట్లు, పాలు, పొంగళ్ళను చేతపట్టి మంగళ వాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల వెంబడి ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. ఆలయ అర్చకులు సీతమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులు తెచ్చిన ఆషాఢ సారెను అమ్మవారికి నివేదించి గ్రామ సుభిక్షత, రైతులకు మంచి పంటలు కలగాలని ప్రార్థించారు. ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లను పర్యవేక్షించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనములు నడిపిన ముగ్గురు వ్యక్తులకు జరిమానా విధించిన సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు

**మచిలీపట్నం,ఆగస్టు 6 (వార్తాప్రభ) :** మద్యం తాగి వాహనములు నడుపుతున్న ముగ్గురు వ్యక్తులకు సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు వారు పదివేల రూపాయలు చొప్పున జరిమానా విధించారు. ఆర్ పేట పోలీస్ స్టేషన్ బందరు ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో వీరు పట్టుబడ్డారు. వీరిని గురువారం నాడు కోర్ట్ లో హాజరు పరచగా న్యాయమూర్తి భూపతిన శ్రీనివాసు జరిమానా విధించారు.

## టిడిపి కార్యకర్త వైసీపీలో చేరిక




**తిరువూరు,ఆగస్టు 6 (వార్తాప్రభ) :** తిరువూరు ఐటీడీపీ చెందిన మైనార్టీ కార్యకర్త షేక్ హుస్సేన్ వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లగట్ల స్వామిదాస్ సమక్షంలో వైసీపీలో చేరిక.. పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించిన స్వామి దాస్ స్వామి దాసు మాట్లాడుతూ, హుస్సేన్ పార్టీలో చేరటం సంతోషంగా ఉందని జగన్మోహన్ రెడ్డి ఆసియాలకు అనుగుణంగా పనిచేయాలనిపార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలియజేశా ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు. జడ్పీటిసి రామచంద్రారెడ్డి మాజీ కౌన్సిలర్ మోదుగ ప్రసాదు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరైతుకు పంటల బీమా అవసరమన్న సహకార సంఘం అధ్యక్షులు కంభంపాటి బద్రీనాథ్



**విసన్నపేట,ఆగస్టు 6 (వార్తాప్రభ) :** సొసైటీ పరిధిలో ప్రతి ఒక్క రైతు పంటల భీమా తప్పనిసరిగా చేయించుకోవాలని ఆరు కాలం శ్రమించి ప్రకృతి విపత్తుల వల్ల పంట నష్టం జరిగితే రైతన్న కోలుకోవడం కష్టమని పంటల బీమా తో ఆర్థిక భరోసా ఏర్పడుతుందని సహకార సంఘ అధ్యక్షులు కంభంపాటి బద్రీనాథ్ తెలియజేశారు.

## అగ్రి మోడల్ ఫార్మింగ్ వ్యవసాయం అధిక దిగుబడులకు కేరాఫ్ అడ్రస్





**విస్సన్నపేట,ఆగస్టు 6 (వార్తాప్రభ) :** అగ్రి మోడల్ ఫార్మింగ్ వ్యవసాయం అధిక దిగుబడులకు కేరాఫ్ అడ్రస్ అని తాత కుంట్ల ఐ ఎఫ్ సి క్లస్టర్ నందు ఒక ఎకరం వరి పొలం కౌలుకు తీసుకొని సేంద్రియ పద్ధతిలో ఓరి నాటు కార్యక్రమం నిర్వహించారు. ఐ ఎఫ్ సి యాంకర్ పర్సన్ శివాజీ మాట్లాడుతూ దమ్ములో ఆముదం పిండి మరియు వేప పిండి చల్లించడం జరిగిందని ఒరినారు వేళ్ళకు బీజామృతంతో నారు శుద్ధి చేశామని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఓడి, ఎఫ్ పి ఓ, ఐఎఫ్ సి, ఏ బి సి ఎం ఎఫ్, ఎం ఎస్, సి సి వివో ఏలు మరియు రైతులు పాల్గొన్నారు.

## ఊపిరితిత్తుల వ్యాధులపై అవగాహన



**కాకినాడ,ఆగస్టు 6 (వార్తాప్రభ) :** కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పి.ఎం.పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) కాకినాడ జిల్లా, కాకినాడ యూనిట్ ఆధ్వర్యంలో కాకినాడ మండల అధ్యక్షులు సీహెచ్ .ఏడుకొండలు అధ్యక్షతన కోకనాడ కాస్మోపాలిటిన్ క్లబ్ హాల్ నందు వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ప్రముఖ ఊపిరితిత్తుల, షుగర్,క్రిటికల్ కేర్ వైద్య నిపుణులు డాక్టర్ బి.కృష్ణపృధ్వి ముఖ్య అతిధిగా విచ్చేసి ఊపిరితిత్తుల వ్యాధులు సీఓపీడీ, ఆస్త్మా బ్రాంకైటీస్, న్యుమోనియా, క్షయ ల గురించి వివరించారు. ఈ వ్యాధుల లక్షణాలను ఎలా గుర్తించాలో, ఏ విధమైన ప్రాథమిక వైద్యం అందించాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుమళ్ళ రాంబాబు,జిల్లా అధ్యక్షులు జేవీవీ సూర్యనారాయణ, జిల్లా కార్యదర్శి ఎమ్డీ తానీషా,జిల్లా కోశాధికారి కె. శ్రీనివాసరావు, కాకినాడ కార్యదర్శి ఎంవీ రవికుమార్,కోశాధికారి ఎస్వీ రామారావు, చిక్కాల శ్రీనివాస్, షరీఫ్,వినాయక కుమార్,మామిడి సూరిబాబు,ప్రసాద్, బాబ్జి, మధు,సూర్య, ప్రకాష్,ఏవీ రమణ,కుమార్ యాదవ్,సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలపై పోరాటమే కమ్యూనిస్టుల ధ్యేయం

**కార్పొరేట్ పాలనకు వ్యతిరేకంగా సీపీఐ పాదయాత్ర**
**ఆగస్టు 6 నుంచి14వరకు**
**సిపిఐ మేడ్చల్ నియోజకవర్గం ఇన్చార్జి తోటపల్లి శంకర్.**



**జవహర్ నగర్, ఆగస్టు 6:(వార్తా ప్రభ)**దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతూ, సామాన్య ప్రజలపై ధరల భారం, నిరుద్యోగం, ప్రైవేటీకరణ, సంక్షేమ పథకాల కోతలతో బీజేపీ కేంద్ర ప్రభుత్వం ప్రజల జీవితాలను సంక్షోభంలోకి నెట్టిందని సీపీఐ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటపల్లి శంకర్ అన్నారు. సీపీఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా సీపీఐ కాప్రా మండల సమితి ఆధ్వర్యంలో కోళ్ల ఫారం బస్ స్టాప్ నుండి అంబేద్కర్ కూడలి వరకు కరపత్రాలను పంచుతూ పాదయాత్రను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమము కాప్రా మండల సిపిఐ కార్యదర్శి దర్శనం యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటపల్లి శంకర్. మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన విద్య, వైద్యం, ఉపాధి వంటి మౌలిక హక్కులను కూడా వ్యాపార వస్తువులుగా మార్చడం దుర్మార్గమైన పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. కార్మికులు, రైతులు, యువత, విద్యార్థులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని, ప్రజల కష్టాలపై లాభాలు ఆర్జించే కార్పొరేట్ అనుకూల విధానాలను సీపీఐ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారం కోసం ఒత్తిడి తెచ్చే లక్ష్యంతో నేటి నుంచి ఆగస్టు 14 వరకు జవహర్ నగర్ రెండు డివిజన్లో సీపీఐ పాదయాత్రలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు . నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ, ప్రభుత్వ విద్యా, వైద్య రంగాల బలోపేతం, ఖాళీ ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, మహిళల భద్రత, కార్మిక--రైతు హక్కుల పరిరక్షణ, రాజ్యాంగం--ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఈ పాదయాత్రలు సాగుతాయని తెలిపారు. ప్రజల సమస్యలపై రాజీలేని పోరాటమే కమ్యూనిస్టుల జీవన విధానమని, ప్రజలంతా ఈ పాదయాత్రల్లో భాగస్వాములై ప్రజా ఉద్యమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ కాప్రా మండలసమితి పిలుపునిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు సిహెచ్ దశరథ్ జిల్లా సమితి సభ్యులు నిమ్మల నరసింహులు గిరిజన సమాఖ్య మేడ్చల్ జిల్లా కార్యదర్శి వి స్వరూప నాయక్, ఏ టు సి మండల అధ్యక్షులు అంబాల ఎల్లయ్య, మహిళా సమైక్య మండల అధ్యక్షురాలు కోదాసు జయమ్మ, సిపిఐ నాయకులు పి. నరసింహ, బాష్యం పల్లి వెంకటాద్రి, సిహెచ్ మాధవి, డి.మల్లిక, నాగేష్, పి ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య జయశంకర్ సేవలకు ఘన నివాళి"

**జగద్గిరిగుట్టలో విశ్వకర్మ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో పూలమాలలతో అంజలి**
**'జై తెలంగాణ' నినాదాలతో మార్మోగిన అవుట్‌పోస్ట్ ప్రాంగణం**



**జగద్గిరిగుట్ట, ఆగస్టు 6, (వార్తాప్రభ)** : తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ ఆశయాలను స్మరిస్తూ జగద్గిరిగుట్టలో విశ్వకర్మ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. జగద్గిరిగుట్ట అవుట్‌పోస్ట్ సమీపంలో ఉన్న ఆచార్య జయశంకర్ విగ్రహానికి సంఘం ప్రతినిధులు, సభ్యులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మహనీయుడి సేవలను, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకుంటూ చేసిన నినాదాలతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ఆచార్య జయశంకర్ చూపిన మార్గం, అందించిన మార్గదర్శకత్వం చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ నివాళి కార్యక్రమంలో జగద్గిరిగుట్ట విశ్వకర్మ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు ప్రభు చారి, ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్ చారి, కార్యదర్శి శ్రీనివాస్ చారి, కోశాధికారి లక్కోజు శివ చారి, ప్రధాన కార్యదర్శి సత్తిబాబు, ప్రధాన సలహాదారు సాయికుమార్ చారి, కార్యవర్గ సభ్యులు చందు చారి, రాఘవేంద్ర చారి, శివకుమార్ చారి, శశికాంత్ చారి, రాంబాబు చారి తదితరులు పాల్గొన్నారు.

# భద్రయ్యకు ఘన నివాళులు



**మల్కాజిగిరి జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి:** హనుమాన్ పేట సామాజిక భవనం నిర్మాణానికి విశేష కృషి చేసిన భద్రయ్యకు గురువారం కాలనీవాసులు ఘన నివాళులు అర్పించారు. రోడ్డు విస్తరణ కార్యక్రమం కోసం కూడా ఆయన కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఏ. వీ స్వామి, శ్రీనివాస బాబు, ప్రసన్న, నాగేశ్వర రావు, సుధ, ప్రభు, దయాకర్ పాల్గొన్నారు.–

# తెలంగాణకు జయశంకర్ సేవలు చిరస్మరణీయం!!

**● ఉద్యమ స్ఫూర్తికి ప్రతీక ● ఆశయాలు యువతకు ఆదర్శం ● తెలంగాణ ఆకాంక్షకు బలమైన గొంతుక ● సీపీ అంబర్ కిషోర్ ఝా**





**పెద్దపల్లి/ గోదావరిఖని, ఆగస్టు 6 (వార్తాప్రభ):**తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన కొత్తపల్లి జయశంకర్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. గురువారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా, పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పోలీసు సిబ్బంది చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షను బలంగా వినిపిస్తూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని దేశవ్యాప్తంగా వివిధ వేదికలపై తన ప్రసంగాల ద్వారా వివరించి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని తెలిపారు. 1969 తెలంగాణ ఉద్యమం నుంచి మలిదశ ఉద్యమం వరకు తెలంగాణ హక్కుల కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. తెలంగాణ రాష్ట్ర అవసరాన్ని దశాబ్దాల పాటు ప్రజలకు, ప్రపంచానికి వివరించిన ఆయనను ఉద్యమ సిద్ధాంతకర్తగా సీపీ అభివర్ణించారు. వ్యక్తిగత ప్రయోజనాలను పక్కనపెట్టి సమాజం, ప్రాంత భవిష్యత్తు కోసం జీవితాన్ని అంకితం చేసిన ఆయన సేవలు ఆదర్శప్రాయమన్నారు. జయశంకర్ ఆలోచనలు, ఉద్యమ స్ఫూర్తి యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని పోలీసు శాఖ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సీపీ ఆకాంక్షించారు. ప్రజల భద్రత, సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తూ పోలీసు శాఖపై మరింత విశ్వాసం పెంచుకోవాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె. శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు దామోదర్, రమేష్ తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ తీగలు సరిచేయాలి!!

**● వేలాడే తీగలతో ప్రమాదం ● వరద ముప్పుపై శాశ్వత చర్యలు ● మేయర్ మహంకాళి స్వామి**

**పెద్దపల్లి/గోదావరిఖని, ఆగస్టు 6 (వార్తాప్రభ):**రామగుండం నగరంలో ప్రజల భద్రతకు ముప్పుగా మారిన వేలాడుతున్న విద్యుత్ తీగలను తక్షణమే సరిచేయాలని నగర మేయర్ మహంకాళి స్వామి విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం ఏడో డివిజన్‌లోని జి.ఎం. కాలనీలో నిర్వహించిన వార్డు సందర్శనలో అదనపు కలెక్టర్, కమిషనర్ జె. అరుణశ్రీ, స్థానిక కార్పొరేటర్ రమాదేవితో కలిసి ఆయన పర్యటించారు. కాలనీలో చేతికి అందేంత ఎత్తులో విద్యుత్ తీగలు ఉండటంతో వర్షాకాలంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు మేయర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను త్వరగా పరిష్కరించాలని సూచించారు. అవసరమైతే నగరపాలక సంస్థ వీధిదీపాల నిర్వహణ సిబ్బంది సహకారం అందిస్తారని తెలిపారు. గత మూడు నెలలుగా చేపట్టిన పారిశుద్ధ్య ప్రత్యేక కార్యక్రమాలతో ప్రధాన కాలువల్లో పూడిక తొలగించామని, అందువల్ల భారీ వర్షాల సమయంలోనూ నగరంలో ముంపు ప్రభావం తగ్గిందని తెలిపారు. అయితే ముందస్తు హెచ్చరికలు చేసినప్పటికీ సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్ సంస్థలు తగిన చర్యలు తీసుకోకపోవడంతో 2ఏ మోరీ, వీర్లపల్లి, రామగుండం ప్రాంతాల్లో నీరు నిలిచిందని మేయర్ అన్నారు.



ఎమ్మెల్యే సహకారంతో నిధులు సమీకరించి నగరంలోని అన్ని ప్రాంతాల్లో వరద నీటి కాలువల నిర్మాణానికి చర్యలు చేపడతామని తెలిపారు. ఏడో డివిజన్‌లో రోడ్లు, డ్రైనేజీల పరిస్థితిని పరిశీలించి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# ఇందిరమ్మ ఇళ్లపై అవినీతి ఆరోపణలు!!

**● ఇళ్ల మంజూరుకు లక్ష రూపాయల వసూళ్లా? ● పేదలపై వసూళ్ల భారం...విచారణకు డిమాండ్**
**● పనుల్లో నాణ్యతపై...పర్సంటేజీల దందాపై ఆరోపణలు ● పోచమ్మ తల్లి సాక్షిగా ప్రమాణం చేయాలి**
**● విచారణకు మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత డిమాండ్**



**పెద్దపల్లి/ గోదావరిఖని, ఆగస్టు 6 (వార్తాప్రభ):**రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో అక్రమాలు జరుగుతున్నాయని మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత ఆరోపించారు. పేదల సొంతింటి కలను సాకారం చేయాల్సిన పథకం కొందరి అక్రమ వసూళ్లకు వేదికగా మారిందని ఆమె విమర్శించారు. ఇల్లు మంజూరు చేయించేందుకు ఒక్కో లబ్ధిదారుడి నుంచి లక్ష రూపాయల వరకు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు తమ దృష్టికి వచ్చాయని తెలిపారు. ప్రభుత్వ నిధులతో చేపడుతున్న సంక్షేమ పథకంలో పేదల నుంచి డబ్బులు వసూలు చేయడం దారుణమని అన్నారు. గతంలో మంజూరైన ఇళ్లను సైతం ప్రస్తుత పథకంలో చూపిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ప్రైవేటు నిర్మాణాల విషయంలోనూ కొందరు ప్రజాప్రతినిధుల నుంచి ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. అవినీతి, అక్రమాలపై ఫిర్యాదు చేసే వారిని అవమానించడం సరికాదని, ఫిర్యాదులపై పారదర్శకంగా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రజా సమస్యలపై విజిలెన్స్‌కు ఫిర్యాదు చేసిన సందర్భాలను ప్రస్తావిస్తూ, ఇప్పుడు వచ్చే ఫిర్యాదుల విషయంలోనూ అదే విధమైన వైఖరి ఉండాలని కోరారు. స్థానిక కాంట్రాక్టర్లను పక్కనపెట్టి ఇతర ప్రాంతాల వ్యక్తులకు పనులు అప్పగిస్తున్నారనే ఆరోపణలపైనా విచారణ జరపాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా పనులు చేపడితే ప్రజాధనం దుర్వినియోగమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అధికారులపై రాజకీయ ఒత్తిళ్లు లేకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఒక్క రూపాయి కూడా అక్రమంగా వసూలు చేయలేదని సంబంధిత ప్రజాప్రతినిధులు బహిరంగంగా స్పష్టం చేయాలని సుమలత సవాల్ చేశారు. గోదావరిఖనిలోని పోచమ్మ తల్లి ఆలయం వద్ద ప్రమాణం చేసేందుకు సిద్ధంగా ఉండాలని డిమాండ్ చేశారు. పేదల కోసం కేటాయించిన నిధులు పూర్తిగా లబ్ధిదారులకే చేరేలా ప్రభుత్వం పర్యవేక్షణ పెంచాలని కోరారు. ఆరోపణలపై సమగ్ర విచారణ నిర్వహించి వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. అక్రమ వసూళ్లు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని కోరారు. పేదల సంక్షేమ పథకాల్లో అవినీతికి తావులేకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. లేదంటే బాధితులు, పేద ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# మేడ్చల్ మల్కాజ్‌గిరి అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షుడిగా డి. గిరివర్ధన్ రెడ్డి

**మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు**
**గిరివర్ధన్ రెడ్డి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందనే ధీమా**




**బాచుపల్లి, ఆగస్టు 6, (వార్తాప్రభ) :** మేడ్చల్ మల్కాజ్‌గిరి అర్బన్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన డి. గిరివర్ధన్ రెడ్డిని మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలు, శాలువాతో శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి సుబ్బారావు మాట్లాడుతూ.. గిరివర్ధన్ రెడ్డికి విద్యార్థి దశ నుంచే సుదీర్ఘ ప్రజాసేవా అనుభవం ఉందన్నారు. ఏబీవీపీ పూర్ణసమయ కార్యకర్తగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో విస్తృతంగా పనిచేసి, ఆర్ఎస్ఎస్ సంఘ పరివార క్షేత్రాలలో విశేష సేవలు అందించారని కొనియాడారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి జిల్లా కన్వీనర్‌గా, అలాగే మేడ్చల్ మల్కాజ్‌గిరి అర్బన్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలోని ఉత్సాహవంతులైన కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ నడిపించారని పేర్కొన్నారు. అనుభవజ్ఞుడైన గిరివర్ధన్ రెడ్డి జిల్లా అధ్యక్షుడిగా నియామకం కావడం పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపిందన్నారు. ఆయన నాయకత్వంలో జిల్లాలో బీజేపీ మరింత బలోపేతం కావడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారానికై నిరంతరం పోరాటాలు సాగుతాయని, జిల్లా అభివృద్ధికి ఆయన ఎంతగానో కృషి చేస్తారనే నమ్మకం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## హైదరాబాద్

# సామాజిక తెలంగాణ టీఆర్ఎస్ లక్ష్యం

**సరూర్ నగర్ సభకు బయలుదేరిన టిఆర్ఎస్ శ్రేణులు**




**జవహర్ నగర్, ఆగస్టు 6:(వార్తా ప్రభ)**హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నేడు నిర్వహించిన "సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ" కు జవహర్ నగర్ నుండి టిఆర్ఎస్ కి శ్రేణులు భారీ ఎత్తున తరలి వెళ్లారు తెలంగాణ రక్షణ సేన బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరిగే నర్సింహా కురుమ జి ఎన్ కె సారాధ్యంలో జంగలి శ్రీనివాస్ కురుమ మరియు మంగళంపల్లి తిరుపతి నాయకత్వంలో ఈ సభకు మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ ప్రాంతం నుండి టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేశారు. సామాజిక న్యాయం, బీసీల సాధికారత, సమాన అవకాశాల సాధన లక్ష్యంగా నిర్వహించిన ఈ సభలో పార్టీ నాయకులు చేసిన ప్రసంగాలు కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపాయి. తెలంగాణ అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం టీఆర్ఎస్ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని నాయకులు పేర్కొన్నారు. టిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల కవిత సంకల్ప సభలో మాట్లాడుతూ తెలంగాణలో సామాజిక న్యాయం, బీసీల అభ్యున్నతి, హక్కుల సాధనే లక్ష్యంగా కొత్త రాజకీయ అజెండాను ప్రకటించారు. ప్రజల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. జవహర్ నగర్ నుంచి భారీ ఎత్తున తరలివచ్చిన కార్యకర్తలకు పార్టీ నాయకులు జంగలి శ్రీనివాస్ మరియు మంగళంపల్లి తిరుపతి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. భవిష్యత్తులో ప్రజాసమస్యలపై పోరాటం చెస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడూరి శ్రావణ్, ఆకవరం బాలు, రుద్రవెల్లి బబ్లు చారి, మంగళంపల్లి శ్రీలత మరియు తూము పద్మ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్లంపల్లికి మౌలిక వసతులు కల్పించాలి!!

**వీధి దీపాలు ఏర్పాటు చేయాలి**
**తాగునీటి సౌకర్యం కల్పించాలి**
**పర్యాటకుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలి**
**ఇరిగేషన్ ఈఎన్‌సీకి కందుల సంధ్యారాణి వినతి**



**పెద్దపల్లి/ గోదావరిఖని, ఆగస్టు 6 (వార్తాప్రభ):** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద పర్యాటకులు, సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు తక్షణమే మౌలిక వసతులు కల్పించాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ ఓ.వి. రమేష్ బాబును కలిసి వినతిపత్రం అందజేశారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్‌తో పాటు అనేక ప్రాంతాలకు తాగు, సాగునీరు అందుతున్నప్పటికీ, ప్రాజెక్టు పరిసరాల్లో కనీస సౌకర్యాలు అందుబాటులో లేకపోవడం బాధాకరమని ఆమె అన్నారు. ప్రాజెక్టును సందర్శించేందుకు నిత్యం పర్యాటకులు వస్తున్న నేపథ్యంలో రాత్రి వేళల్లో వెలుతురు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. భారీ వర్షాల సమయంలో విధులు నిర్వహించే సిబ్బందికి కూడా వీధి దీపాల కొరత సమస్యగా మారుతోందన్నారు. ప్రాజెక్టు వద్ద మంచినీటి వసతి లేకపోవడంతో సందర్శకులు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఎల్లంపల్లి, ముర్మూర్ ఆర్‌అండ్‌ఆర్ కాలనీల మీదుగా ప్రాజెక్టుకు వెళ్లే మార్గం కూడా సౌకర్యవంతంగా లేదని, ప్రధాన రహదారిని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రహదారి మెరుగుపడితే ఏడాది పొడవునా పర్యాటకుల రాక పెరిగి ప్రాంతం మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని పేర్కొన్నారు. స్పిల్‌వే, పరిసర ప్రాంతాల్లో విద్యుత్ దీపాలు, అలంకరణలు ఏర్పాటు చేస్తే గేట్లు ఎత్తిన సమయంలో ప్రాజెక్టు అందాలు మరింత ఆకర్షణీయంగా మారుతాయని సూచించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని ప్రధాన రహదారి, వీధి దీపాలు, తాగునీరు, విద్యుత్ అలంకరణ వంటి సౌకర్యాలను త్వరితగతిన ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారులను కందుల సంధ్యారాణి కోరారు. ఈ కార్యక్రమంలో సుభాష్, భూమయ్య, పద్మ, యేసు లత తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**నారాయణపేట ఆగస్టు 6 ( వార్త ప్రభ )** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ ప్రియాంక అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకల్లో ఆమె పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమానికి ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆలోచనలు, రచనలు, పరిశోధనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్‌డీసీ రాజేందర్ గౌడ్, ఏవో అనిల్ కుమార్, బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, డీపీఆర్‌వో రషీద్, జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు

# సంపాదకీయం

## ఇక అవిశ్వాసం బెడద ఉండదు.. స్థానికంపై సంచలన నిర్ణయం!

స్థానిక సంస్థల ఎన్నికలలో విప్లవాత్మకమార్పులు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటివరకు పరోక్ష విధానంలో నిర్వహిస్తున్న ఎంపీపీ, జడ్పీ చైర్మన్, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పదవులకు ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచిస్తున్నారు. ఈ అంశంపై కూటమిలోని మూడు పార్టీల నేతలతో సీఎం సమాలోచనలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే అమలులోకి తీసుకువస్తే స్థానిక సంస్థలకు అవిశ్వాసం బెడద తప్పుతుందని సీఎం భావిస్తున్నారని అంటున్నారు. ఏపీలో త్వరలో స్థానిక ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సమాయత్తమవుతోంది. ఈ దశలో ఎన్నికల సంస్కరణలు చేయాలని ప్రభుత్వం భావించడం హాట్ టాపిక్ అవుతోంది. స్థానిక సంస్థల్లో పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్, మున్సిపాలిటీలు ఉంటాయి. ప్రస్తుతం పంచాయతీలకు మాత్రమే ప్రత్యక్ష ఎన్నికలు జరుగుతున్నాయి. సర్పంచ్ లను ప్రజలు నేరుగా ఎన్నుకుంటారు. అదేవిధంగా వార్డు మెంబర్లను ఎన్నుకుంటారు. ఇదే పద్ధతిని మండలాలు, మున్సిపాలిటీలకు తీసుకురావాలి ప్రభుత్వం భావిస్తోందని చెబుతున్నారు. ప్రస్తుతం మండలాలు, మున్సిపాలిటీల్లో పరోక్ష విధానంలో ఎన్నికలు జరుగుతున్నాయి. ఎంపీటీసీలు మండల అధ్యక్షులను, జడ్పీటీసీలు జడ్పీ చైర్మన్లను ఎన్నుకుంటున్నారు. అదేవిధంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కౌన్సిలర్లు, కార్పొరేటర్లు చైర్మన్, మేయర్ లను ఎన్నుకుంటన్నారు. బోరుగడ్డ మరో వీడియో ఈ పరోక్ష విధానం వల్ల ప్రజలకు ఎలాంటి మేలు జరగడం లేదని ప్రభుత్వం భావిస్తోంది. అదే సమయంలో రాజకీయంగా సమస్యలు వస్తున్నాయని అంటున్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ పదవులకు ఎలాంటి అధికారాలు, బాధ్యతలు లేకపోవడం వల్ల ఎంపీపీ, జడ్పీ చైర్మన్ ఎన్నిక తర్వాత ఆయా పదవుల్లో ఉన్న వారు ఉత్సవ విగ్రహాలుగా మారుతున్నారనే అభిప్రాయం ఉంది. అదే సమయంలో రాష్ట్రంలో ప్రభుత్వాలు మారిన సమయంలో అనైతిక వ్యవహారంతో అవిశ్వాసాలు పెడుతున్నారని కూడా వ్యాఖ్యానిస్తున్నారు. దీనివల్ల స్థానిక సంస్థల నిర్వహణలోనూ సమస్యలు ఉత్పన్నం అవుతున్నట్లు ప్రభుత్వం గుర్తించిందని చెబుతున్నారు. ఇలాంటి ఇబ్బందులు తప్పించేందుకు ఎంపీపీ, జడ్పీటీసీ, మున్సిపల్ చైర్మన్, మేయర్ పదవులకు నేరుగా ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఈ పద్ధతిలో ఒకసారి ఎన్నికలు నిర్వహిస్తే ఐదేళ్లు పదవుల్లో ఉంటారని, అవిశ్వాసం బెడద తప్పడమే కాకుండా, ప్రజలకు మరింత జవాబుదారీగా వ్యవహరిస్తారని ప్రభుత్వం భావిస్తోంది. వాస్తవానికి 1996కి ముందు ఇదే విధానం అమలులో ఉండేది. అప్పట్లో పంచాయతీ రాజ్ సంస్కరణలు తీసుకురావడంతో ఎంపీటీసీ, జడ్పీటీసీ పదవులు పుట్టుకొచ్చాయి. దీనివల్ల గ్రామ, మండల స్థాయిలో అదనపు రాజకీయ పదవులు వచ్చినా ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పుడు మళ్లీ ఈ పాత విధానం తీసుకువస్తే ఎంపీటీసీ, జడ్పీటీసీ పదవులు ఉంటాయా? లేక రద్దు చేస్తారా? అనేది తెలియాల్సివుంది. ఒకవేళ రద్దు చేసేలా ప్రభుత్వం నిర్ణయిస్తే గ్రామాల్లో రాజకీయ నిరుద్యోగం ఎక్కువైపోతుందని, నామినేటెడ్ పదవుల కోసం ప్రభుత్వంపై ఎక్కువ ఒత్తిడి ఉంటుందని వ్యాఖ్యానిస్తున్నారు. ఏదిఏమైనా ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక సాహసోపేతమైన నిర్ణయానికి సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోందని పరిశీలకులు భావిస్తున్నారు. ప్రత్యక్ష విధానంలో ఎన్నికలు నిర్వహించడం అంటే పార్టీలకు పెద్ద సవాలుగానే చెబుతున్నారు. రిజర్వేషన్లు, కుల, మత, ప్రాంతాల వారీగా సమర్థులైన నాయకులు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందని అంటున్నారు. జిల్లా అధ్యక్షులు, మున్సిపల్ కార్పొరేషన్ పదవులకు నేరుగా ఎన్నికలు అంటే ఎమ్మెల్యే, ఎంపీ పదవులకంటే ఎక్కువ ఓటింగ్ జరుగుతుందని చెబుతున్నారు. అలాంటి సమయంలో ఎమ్మెల్యే, ఎంపీ స్థాయి మించిన నేతలను బరిలోకి దింపాల్సివుంటుందని అంటున్నారు. ఒక్కో జిల్లాకు ప్రస్తుతం సగటున ఏడు అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఏడుగురు ఎమ్మెల్యేలకు అంగీకారమైన నేతను జడ్పీ చైర్మనుగా పోటీకి దింపాల్సివుంటుందని అంటున్నారు. ఈ విధానం ఒక విధంగా పార్టీలు, అధినేతలకు కత్తిమీద సాముగానే వ్యాఖ్యానిస్తున్నారు.

## వైభవంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు



**పెనుగంచిప్రోలు,ఆగస్టు( వార్త ప్రభ )**ఎన్ టీ ఆర్ జిల్లా ఐ సి డి ఎస్ ప్రాజెక్టు చిల్ల కల్లు పరిధిలోని పెనుగంచిప్రోలు మండలం లో సిడిపిఓ సత్యవతి ఆదేశాల మేరకు పెనుగంచిప్రోలు గ్రామం 12 వ అంగన్వాడీ కేంద్రం లో మరియు శనగపాడు గ్రామం అంగన్వాడీ కేంద్రం లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లిపాల వారోత్సవాలు గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రు పాలు పట్టాలని, తల్లిపాలు బిడ్డకు మొదటి టీకా అన్ని, ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఆరు నెలలు నిండిన తర్వాత తల్లిపాలతో పాటు అదనపు ఆహారము కూడా ఇవ్వాలని రెండు సంవత్సరాలు వచ్చే వరకు తల్లిపాలు కొనసాగించాలని, ఉద్యోగం చేస్తున్న పనికి వెళ్లిన కూడా పాలు ఆపకూడదు అలానే ఉద్యోగం మానేయకుండానే తల్లిపాలు ఇస్తూనే ఉండాలి ఉద్యోగము కావాలి తల్లిపాలు ఇవ్వాలి, దీనివల్ల తల్లికి బిడ్డకి కలిగే ఉపయోగాలు తల్లిపాలు ఇవ్వకపోవడం వల్ల వచ్చే అనర్థాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు, బాలింతలు, గర్భిణీ స్త్రీ లు, పిల్లల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు మరియు లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది..

## శ్రీ జ్ఞానసాయికి విశేషాభిషేకాలు...



**గుడ్లవల్లేరు: జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి** మండలంలోని అంగలూరు శ్రీ జ్ఞానసాయి మందిరంలో స్వామివారికి గురువారం ఆ మందిర ప్రధాన నిర్వాహకులు యలమంచిలి నాగమోహన్, లక్ష్మీకుమారి దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. సాయికి వేకువజామునే వేద పండితులు విశేషాభిషేకాలను నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్ధ, అన్న ప్రసాదాలను స్వీకరించారు. అంగలూరు శ్రీ షిరిడీ సాయి సేవా సంఘ ఆధ్వర్యాన సాయి భక్తులు స్వామివారి గీతాలాపనలు చేశారు. కార్యక్రమంలో మందిర నిర్వాహకులు దుగ్గిరాల ఆంజనేయ ప్రసాద్, నాగవల్లీ, తిపిర్నేని రాజా తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 10 న జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో "జైల్ భరో"... జయప్రదం చేయండి..

- కౌలు రైతు సంఘం నాయకులు వి గురవయ్య.....



**పెనుగంచిప్రోలు,ఆగస్టు 6 ( వార్త ప్రభ )** కార్మిక,కర్షక డిమాండ్ల పరిష్కారం కోసం క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తి తో ఆగస్టు 10 న జైల్ భరో జగ్గయ్యపేట లో నిర్వహిస్తున్నట్లు, దాన్ని జయప్రదం చేయాలని కౌలు రైతు సంఘం పెనుగంచిప్రోలు మండలం నాయకులు వి. గురవయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం పెనుగంచిప్రోలు ల్లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆగస్టు 10 జైలు భరో జయప్రదం కోసం కరపత్రాలు పంపిణీ చేశారు, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని పెట్టిన పెట్టుబడి పై 50% అదనంగా కలిపి ఇవ్వాలని కార్మికులకు కనీస వేతనం 26,000/- నిర్ణయించి అమలు చేయాలని, కనీస వేతన షెడ్యూలు రంగాల్లో ఉన్న కార్మికులకు వేతనాలు పెంచాలని, అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం స్కూల్ స్వీపర్లకు కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు పెంచాలని వ్యవసాయ కార్మికులకు రోజుకు రూ.600 లు కూలి ఇవ్వాలని మరియు కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఉపాధి హామీ పాత చట్టాన్ని కొనసాగించాలని ,కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని కోరుతూ సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జైలు భరో కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు, పెరుగుతున్న ధరలను తగ్గించాలని కోరారు . రైతులకు నష్టం కల్గించే భారత ప్రభుత్వం అమెరికాతో చేసుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి దారా నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జి. ధనమ్మ, తురకా.కొండయ్య, రైతు సంఘం నాయకులు ఎర్రబోలు రామారావు,ఒంటిపులి అటుకులు,జి.ఛార్లెస్ లు పాల్గొన్నారు,

# దాసరి కుల సంఘం అధ్యక్షులు గా సూంకర కోండలు ఏకగ్రీవ ఎంపిక....



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 6( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు గ్రామంలో గురువారం దాసరి కుల సంఘంలో అధ్యక్షులు చేని ఆంజనేయులు ఈ రోజున వారి కాల పరిమితి అయినందువలన ఈరోజు దాసరి కుల సంఘం లెక్కలు అప్పజెప్పి ఆయన పదవికి రాజీనామా చేశారు,అనంతరం నూతన అధ్యక్షులు గా దాసరి కుల సంఘం ఆధ్వర్యంలో కుల పెద్దలు అందరు కూర్చొని అనుభవిధి పెద్ద వయసు కలవారు ప్రతి సమస్య తీర్చే యోధుడని దాసరి కుల సంఘ సీనియర్. గా ఉన్న వ్యక్తి కాబట్టి దాసరి కుల సంఘం అధ్యక్షులుగా సుంకర కొండలని ఏకాగ్రహంగా ఎన్నుకున్నటం జరిగింది..అనంతరం దాసరి కుల సంఘానికి సంబంధించి మిగతా సభ్యులను ఎన్నుకోవాలి కాబట్టి ఆ కమిటీ సభ్యుల ను కూడా దాసర కు లం తీర్మానించింది.దాసరి కుల కమిటీ అధ్యక్షులు మరియు సభ్యులుదాసరి కుల సంఘ అధ్యక్షులు.సుంకర కొండలు.వైస్ ప్రెసిడెంట్. చేను కొండబాబు.కార్యదర్శిగా. చేని అనుమ కిరణ్ ప్రసాద్.కోశాధికారిగా. పొదిలి కిరణ్.కమిటీ మెంబర్లు కంభం నరసింహారావు,చేని రమణ,చేని వెంకటరమణచేని ప్రతాప్,వీరిని పెనుగంచిప్రోలు దాసరి కుల సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, ఈ కమిటీకి దాసరి కుల సంఘ సభ్యులు రాజకీయ నాయకులు యువకులు పెద్దలు అందరూ ఆమోదించటం జరిగినది, ఈ కార్యక్రమంలో దాసరి కుల సంఘ పెద్దలు మాజీ ప్రెసిడెంట్లు మాజీ కుల సీనియర్ నాయకులు యువకులు ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు..

# డిజిటల్ అరెస్టు ఉచ్చులో వృద్ధురాలు..

అప్రమత్తంగా ఉండాలని సూచించిన పోలీసులు.



**మచిలీపట్నం జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి:**"మీ మొబైల్ నంబర్ ను దేశంలోనే అతిపెద్ద సైబర్ నేరంలో ఉపయోగించారు. మీరు ప్రస్తుతం డిజిటల్ అరెస్టులో ఉన్నారు. ఇంటి బయటకు వస్తే ప్రాణాలకు ప్రమాదం.. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తారు..." అంటూ సైబర్ కేటుగాళ్లు చేసిన బెదిరింపులను నిజమని నమ్మిన ఓ వృద్ధురాలు ఏకంగా కోటి 43 లక్షల 53,000 రూపాయలు కోల్పోయిన ఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. మచిలీపట్నం నగరంలో ఇప్పటివరకు నమోదైన అతిపెద్ద సైబర్ మోసాల్లో ఇది ఒకటి. సేకరించిన సమాచారం ప్రకారం మచిలీపట్నం పరాసుపేటకు చెందిన వెంపటి అలివేలు మంగకు తొలుత టెలికమ్యూనికేషన్ విభాగం అధికారులమంటూ గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేశారు. ఆమె మొబైల్ నంబర్ భారీ సైబర్ నేరంలో ఉపయోగించబడిందని, వెంటనే వివరణ ఇవ్వాలని చెప్పారు. అనంతరం తాము ఢిల్లీ పోలీసులమని పరిచయం చేసుకున్న మరో ముఠా సభ్యులు వీడియో కాల్స్, ఫోన్ కాల్స్ ద్వారా ఆమెను తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేశారు. తాను స్థానిక పోలీసులను ఆశ్రయిస్తానని అలివేలు మంగ చెప్పగా, ఇది దేశవ్యాప్తంగా వెలుగుచూసిన అత్యంత పెద్ద సైబర్ స్కామ్ అని, ఈ కేసులో ఇప్పటికే పలువురిని దుండగులు చంపేశారని, మీ పేరు కూడా నిందితుల జాబితాలో ఉందని భయపెట్టారు. ఈ విషయం కుటుంబ సభ్యులకు, బంధువులకు లేదా ఇతరులకు చెబితే మీ ప్రాణాలకు ముప్పు తప్పదని హెచ్చరించారు. దీంతో ఆమె తీవ్ర భయాందోళనలకు గురైంది. ఇంతటితో ఆగకుండా, ఇంటి బయట గుర్తుతెలియని వ్యక్తులు మీపై నిఘా ఉంచారని, గడప దాటితే వెంటనే దాడి చేస్తారని నమ్మించి ఆమెను పూర్తిగా తమ నియంత్రణలో ఉంచారు. జూలై 20 నుంచి ఆమెను 'డిజిటల్ అరెస్ట్'లో ఉంచినట్లు బాధితురాలు పోలీసులకు తెలిపింది. ఆమె నిరపరాధి అని కోర్టులో నిరూపించుకోవాలంటే, ముందుగా తన పేరిట ఉన్న మొత్తం నగదును కోర్టు ధ్రువీకరణ కోసం తాత్కాలికంగా ప్రభుత్వ ఖాతాకు జమ చేయాలని నమ్మించారు. అనంతరం ఆమెకు చెందిన బ్యాంకు ఖాతాల వివరాలు తెలుసుకొని, మూడు జాతీయ బ్యాంకుల్లో ఉన్న మొత్తం నగదును తాము సూచించిన ఖాతాలకు బదిలీ చేయాలని ఆదేశించారు. అది నిజమేనని నమ్మిన అలివేలు మంగ మూడు విడతల్లో రూ.1,43,53,000ను సైబర్ నేరగాళ్ల ఖాతాలకు బదిలీ చేసింది. ఇదే సమయంలో, ఆమె భర్త వెంపటి వెంకటేశ్వరరావు వృద్ధాప్యంతో మంచానికే పరిమితమై ఉండటంతో పరిస్థితిని అర్థం చేసుకుని స్పందించే అవకాశం లేకపోయింది. ఆయన జిల్లా ఇంజినీరింగ్ విభాగంలో పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగి. అయితే అంత భారీ మొత్తం కాజేసినప్పటికీ సైబర్ ముఠా ఆశ ఆగలేదు. తన వద్ద ఉన్న బంగారాన్ని కూడా తాకట్టు పెట్టి డబ్బు సమకూర్చి పంపాలని మరింత ఒత్తిడి తెచ్చింది. దీంతో అనుమానం వచ్చిన అలివేలు మంగ అమెరికాలో ఉన్న కుమారుడికి విషయం వివరించింది. జరిగిన తీరును విన్న కుమారుడు అది సైబర్ మోసమని గుర్తించి వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించాడు. దీంతో అలివేలు మంగ మచిలీపట్నం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. డబ్బు ఏయే ఖాతాలకు వెళ్లింది, ముఠా ఎక్కడి నుంచి వ్యవహరించింది అనే కోణాల్లో పోలీసులు విచారణ చేపట్టారు. ప్రజలను అప్రమత్తం చేసేందుకు పోలీసులు ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ, సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త ఎత్తుగడలతో అమాయకులను లక్ష్యంగా చేసుకుంటూనే ఉన్నారు. ముఖ్యంగా 'డిజిటల్ అరెస్ట్', 'సీబీఐ', 'ఢిల్లీ పోలీసులు', 'టెలికాం శాఖ' లేదా ఇతర కేంద్ర దర్యాప్తు సంస్థల పేర్లతో వచ్చే ఫోన్ కాల్స్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని పోలీసులు సూచిస్తున్నారు. ప్రభుత్వ సంస్థలు ఫోన్ ద్వారా డబ్బులు బదిలీ చేయమని ఎప్పుడూ ఆదేశించవని, అనుమానం వచ్చిన వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్కు సమాచారం ఇవ్వడం లేదా సమీప పోలీసు స్టేషన్‌ను సంప్రదించాలని సూచిస్తున్నారు. మచిలీపట్నంలో వెలుగుచూసిన ఈ భారీ మోసం మరోసారి సైబర్ నేరగాళ్ల మాయాజాలానికి నిదర్శనంగా నిలిచింది. ప్రజల్లో మరింత విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# దేశాభివృద్ధిలో ఎన్ సి సి క్యాడెట్ల సేవలు అమూల్యం



**గుంటూరు, జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి:** దేశభక్తి భావం,క్రమశిక్షణ, సామాజిక దృక్పథం,సమైక్య భావన వంటి అంశాలు అలవర్చుకొని దేశాభివృద్ధిలో ఎన్ సి సి విద్యార్థులు కీలకంగా ఉండాలని, వ్యక్తిత్వ వికాసం నాయకత్వ లక్షణాలు శారీరక దారుఢ్యం వంటి వాటిపై ప్రత్యేక శిక్షణ కలిగి ఉండి జీవితాలలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని టి జె పి యస్ కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండంట్ కె వి బ్రహ్మం పేర్కొన్నారు. రెండు మరియు మూడు సంవత్సరాలు శిక్షణ పూర్తి చేసుకుని, పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎన్ సి సి క్యాడేట్లకు బి మరియు సి సర్టిఫికెట్లు అందించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వర శాస్త్రి మాట్లాడుతూ తమ కళాశాల ఎన్సిసి క్యాడేట్లు అగ్నివీర్,ఆర్మీలో బి ఎస్ ఎఫ్, సి ఆర్ పి ఎఫ్ లో భారత సైన్యంలో చేరి దేశ సేవలో భాగస్వామ్యులయ్యారని చెప్పారు. కళాశాల ఎన్ సి సి అధికారి మేజర్ పి కుమార్ రాజా మాట్లాడుతూ తమ క్యాడెట్స్ బి మరియు సి సర్టిఫికెట్లు పొందిన అభ్యర్థులు భవిష్యత్తులో ఉన్నతమైన విద్యను అభ్యసించడానికి ప్రభుత్వ ఉద్యోగాలు మరియు ఆర్మీ ఆఫీసర్స్,ఎస్ ఎస్ బి, సి డి ఎస్ వంటి విభాగాలలో ప్రవేశించడానికి ఈ సర్టిఫికెట్లు ఉపయోగపడతాయని చెప్పారు. సర్టిఫికెట్లను పొందిన ఎన్ సి సి క్యాడెట్లకు కళాశాల అధ్యక్షులు పోలిశెట్టి శ్యామ్ సుందర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## బధిరుల జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ లో నాగూర్ భాషా ప్రతిభ




**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 06(వార్తా ప్రభ ప్రతినిధి):** ఆంధ్రప్రభ: బధిరుల జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ లో ఎన్టీటీపీఎస్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ఎస్.కె.మహమ్మద్ నాగూర్ పాషా ప్రతిభ కనబరిచాడు. హైదరాబాద్ మొయినాబాద్ లోని జ్వాలా గుట్ట అకాడమీ ఆఫ్ ఎక్సలెన్స్ వేదికగా ఈ నెల 3 నుంచి 5 వరకు డెఫ్ ఎనబ్లెడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డీఈఎఫ్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ ఫర్ ది డెఫ్ -- 2026 పోటీలు నిర్వహించారు.క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్ వంటి పలు క్రీడల్లో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తూ బధిరుల క్రీడాకారులకు నాగూర్ పాషా ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బధిరుల క్రీడాకారులకు ప్రభుత్వాలు మరింత ప్రోత్సాహం, శిక్షణ సదుపాయాలు అందిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధిస్తామన్నారు. పలువురు క్రీడా ప్రముఖులు, సహచరులు అభినందనలు తెలిపారు.

## మాజీ సైనికుల పిల్లలకు ఉపకార వేతనం

**విజయవాడ, జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి )** 2026-27 సంవత్సరమునకు గాను బి.ఇ., బీటెక్, ఎం.బి.బి.ఎస్., బి.డి.ఎస్., బి.ఎడ్., బి.బి.ఎ., బి.ఫార్మసి, ఎల్.ఎల్.బి., ఎం.బి.ఎ., ఎమ్.సి.ఎ., బి.ఎస్.సి.(నర్సింగ్) మొదలగు వృత్తి విద్యా కోర్సులలో మొదటి సంవత్సరము చదువుతున్న మాజీ సైనికుల పిల్లలకు ప్రధాన మంత్రి ఉపకార వేతన పథకము క్రింద ఉపకార వేతనము పొందుటకు కేంద్రీయ సైనిక్ బోర్డు, న్యూ ఢిల్లీ వారు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈ ఉపకార వేతనం కోసం దరఖాస్తు చేసుకునేందుకు వృత్తి విద్యా కోర్సులలో చేరుటకు గల అర్హత పరీక్షలో కనీసము 60 శాతము మార్కులు పొంది ఉండవలెను. ఈ పథకము క్రింద విద్యార్థికి సంవత్సరానికి రూ. 30,000/- లు చొప్పున, విద్యార్ధినికి రూ. 36,000/- లు చొప్పున ఉపకార వేతనము మంజూరు చేసెదరు. కావున, పై అర్హతలు కలిగిన వారందరు నిర్దేశిత దరఖాస్తు ఫారములను www.ksb.gov.in ద్వారా చివరి తేది : 31-12-2026 లోపుగా~ాఅవఇబతీవ -- I, II , III లను పూర్తిచేసి ఆన్ లైన్ ద్వారా పూర్తిచేసిన ధరఖాస్తు ఫారమలను మరియు సంబంధిత ధృవపత్రములను జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయమునకు అందజేయవలసినదిగా వై. ఈశ్వర రావు, జిల్లా సైనిక సంక్షేమ అధికారి (పూ.అ. భా), విజయవాడ వారు తెలియజేసినారు. ఇతర వివరములు కొరకు జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయము, విజయవాడ వారిని కార్యాలయము పని వేళ లో నేరుగా గాని ఫోన్ నెంబర్ 0866 -- 2473330 / 86888 17829 సంప్రదించగలరు.

## కోయ రామకృష్ణను అభినందించిన టీడీపీ నేత చింతల



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 6( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు గ్రామంలో ఇంటింటి కీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా 177 వార్డు నందు 558 కుటుంబాలను మై టిడిపి యాప్ నందు తక్కువ సమయంలో 177 వ వార్డు ను పూర్తి చేసినందుకు కోయ రామకృష్ణ కో కన్వీనర్ ఒడిదల గోపాలరావు ను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య శాలువతో సత్కరించినారు. పెనుగంచిప్రోలు గ్రామంలో ఇద్దరు మహమ్మద్ ఆజాద్, కోయ రామకృష్ణ ,ఇంత త్వరగా ఇంటింటి తెలుగుదేశం పూర్తి చేసినందుకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపిన్నా రు, ఈ కార్యక్రమంలో కాబోయే తిరుపతమ్మ ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ చుంచు రమేష్ బాబు మాజీ జెడ్పిటిసి గజ్జి కృష్ణమూర్తి మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు మాజీ మండల సమైక్య అధ్యక్షురాలు నల్లపునేని సుజాత, హై స్కూల్ చైర్మన్ సముద్రాల రామారావు, కాబోయే ట్రస్ట్ బోర్డు మెంబర్ అనసూయ తెలుగు దేశం పార్టీ మండల కార్యదర్శి బాడిశ కుటుంబరావు యూనిట్ ఇంచార్జ్ కంభం చిరంజీవి నల్లపునేని రవి, జి రామారావు చేని కొండబాబు, గుండా శీను యు. గోపి తదితరులు పాల్గొన్నారు....

## వైభవంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు



**పెనుగంచిప్రోలు,ఆగస్టు( వార్త ప్రభ )**ఎన్ టీ ఆర్ జిల్లా ఐ సి డి ఎస్ ప్రాజెక్టు చిల్ల కల్లు పరిధిలోని పెనుగంచిప్రోలు మండలం లో సిడిపిఓ సత్యవతి ఆదేశాల మేరకు పెనుగంచిప్రోలు గ్రామం 12 వ అంగన్వాడీ కేంద్రం లో మరియు శనగపాడు గ్రామం అంగన్వాడీ కేంద్రం లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లిపాల వారోత్సవాలు గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రు పాలు పట్టాలని, తల్లిపాలు బిడ్డకు మొదటి టీకా అన్ని, ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఆరు నెలలు నిండిన తర్వాత తల్లిపాలతో పాటు అదనపు ఆహారము కూడా ఇవ్వాలని రెండు సంవత్సరాలు వచ్చే వరకు తల్లిపాలు కొనసాగించాలని, ఉద్యోగం చేస్తున్న పనికి వెళ్లిన కూడా పాలు ఆపకూడదు అలానే ఉద్యోగం మానేయకుండానే తల్లిపాలు ఇస్తూనే ఉండాలి ఉద్యోగము కావాలి తల్లిపాలు ఇవ్వాలి, దీనివల్ల తల్లికి బిడ్డకి కలిగే ఉపయోగాలు తల్లిపాలు ఇవ్వకపోవడం వల్ల వచ్చే అనర్థాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు, బాలింతలు, గర్భిణీ స్త్రీ లు, పిల్లల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు మరియు లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది..

## కొండలమ్మకు వంట పాత్రల బహూకరణ...



**గుడ్లవల్లేరు: జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి** మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం నుంచి జరుగనున్న అన్నసమారాధనకు వంట పాత్రలను బహూకరించారు. గురువారం కలిదిండి ఉదయ కుమార్, పెద్దిరెడ్డి ఆదినారాయణ అన్నదానానికి రూ.17వేల విలువ గల వంట సామగ్రిని అందజేశారు. అలాగే చింతలగుంట వాస్తవ్యులు యార్లగడ్డ గణపతి అన్న ప్రసాద వితరణ కానుకలు వేయుటకు గానూ సుమారు రూ.9వేల విలువ గల స్టీల్ హుండీని చైర్మన్ ఈడేవెంకట విష్ణు మోహనరావు, ఈఓ ఆకుల కొండలరావుకు అందించారు.

# నాన్న గారి సూక్తులు



అనాథులకు తోడుగా
ఆపదలో అండగా
ఉంటేనే మేలుకరము
అదేనోయ్ మానవత్వము
బ్రతుకుల్లో దివ్వెగా
ముఖాల్లో నవ్వుగా
ఉంటేనే చక్కదనము
చూడగా గొప్పతనము
కన్నోళ్లకు శ్వాసగా
చిగురించే ఆశగా
ఉంటేనే క్షేమకరము
జీవితాలు బహు ధన్యము
జీవించాలి నీతిగా
నిలవాలోయ్!స్ఫూర్తిగా
పదిలమగును బంధాలు
ఉంటేనే ప్రేమగా

-గద్వాల సోమన్న,
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# వికసిత్ భారత్ వైపు చేనేత అడుగులు

కేవలం సాంకేతికతతోనే అభివృద్ధి చెందిన దేశ నిర్మాణం సాధ్యం కాదు. దాని బలాలను భవిష్యత్ వృద్ధికి చోదక శక్తులుగా మార్చే సామర్థ్యంపై రూపుదిద్దుకుంటుంది. భారతదేశం 'వికసిత భారత్ 2047' దిశగా పురోగమిస్తున్న తరుణంలో, మనం అత్యాధునిక సాంకేతికతలలో పెట్టుబడులు పెడుతున్నాం. తయారీ రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా పోటీతత్వ పరిశ్రమలను నిర్మిస్తున్నాం. అయితే, మన గొప్ప బలాలలో ఒకటైన మన చేనేత సంప్రదాయం మనతోనే ఉంది. ఆగస్టు 7న భారతదేశం 12వ జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా, సుస్థిరతకు, ప్రామాణికతకు మరియు దృఢమైన సరఫరా వ్యవస్థలకు విలువిచ్చే ఈ ప్రపంచం కోసం చేనేతను ఒక వ్యూహాత్మక రంగంగా చూడాల్సిన సమయం ఆసన్నమైంది. మన ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి 'వికసిత్ భారత్ 2047' దృక్పథం సమృద్ధి, స్వావలంబన, సమ్మిళితత్వం, సాంస్కృతిక విశ్వాసాలపై నిర్మించబడింది. చేనేత రంగం మన సంప్రదాయాన్ని, కొత్త ఆవిష్కరణలను ఒకచోటకు చేరుస్తుంది. అంతేకాకుండా మహిళల నేతృత్వంలో అభివృద్ధి, గ్రామీణ వ్యవస్థాపకత, జీవనోపాధి మరియు ప్రపంచ స్థాయి పోటీతత్వాన్ని ముందుకు తీసుకెళ్లడం ద్వారా ఈ దృక్పథానికి ప్రతిరూపంగా నిలుస్తుంది.

**రామచరిత మానస్లో చెప్పినట్లుగా:**"సౌరజ ధీరజ తెహి రథ చాకా। సత్య సీల దృఢ ధ్వజా పతాకా॥
బల బిబేక దమ పరహిత ఘోరే। ఛమా కృపా సమతా రజు జోరే॥"
విజయ రథం గురించి వివరిస్తూ శ్రీరాముడు, "శాశ్వత విజయం అనేది కేవలం అధికారంతో రాదు, అది నైతిక విలువలపైనే నిర్మించబడుతుంది" అని బోధిస్తాడు. ఆ విలువలనే శతాబ్దాలుగా భారతదేశ చేనేత సంప్రదాయాన్ని నిలబెట్టాయి. ప్రతి చేనేత వస్త్రం వెనుక సంప్రదాయాన్ని కాపాడే ధైర్యం, ప్రతి దారాన్ని సరిగ్గా కుదిర్చే ఓర్పు, ప్రామాణికమైన హస్తకళా నిబద్ధత మరియు తరతరాల జ్ఞానం ప్రతిబింబిస్తాయి. అందుకే చేనేత కేవలం ఒక కళ మాత్రమే కాదు, భారతదేశ నాగరికతకు ఉన్న **అత్యంత గొప్ప బలాలలో ఒకటి.** మొట్టమొదట పత్తిని సాగు చేసి, నేసిన సింధు లోయ నాగరికత నుంచి, భారతీయ వస్త్రాలు ప్రపంచ వాణిజ్యంలో ఆధిపత్యం చెలాయించిన పద్దెనిమిదవ శతాబ్దం వరకు, భారతదేశం వస్త్ర రంగ నైపుణ్యంలో ప్రపంచ ప్రమాణాలను నెలకొల్పింది. ఒక ఉంగరం గుండా 25 మీటర్ల పొడవునా జాలువారేంత నాజూకైన బెంగాల్ ప్రఖ్యాత మస్లిన్, బనారసి పట్టు, కాంచీపురం నేతలు, పోచంపల్లి ఇక్కత్, లెక్కలేనన్ని ప్రాంతీయ సంప్రదాయాలు కలిసి భారతదేశానికి ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలను సంపాదించిపెట్టాయి. నేడు, ప్రపంచం మళ్లీ ప్రామాణికమైన, సుస్థిరమైన, చేతితో తయారు చేసిన ఉత్పత్తుల వైపు మొగ్గు చూపుతోంది. ఆ నాయకత్వాన్ని మనం మళ్లీ సొంతం చేసుకోవడానికి ఇది ఒక చారిత్రాత్మక అవకాశం. మన తదుపరి చేనేత విప్లవం కేవలం వస్త్రాలను మాత్రమే కాకుండా మన కళను, సంస్కృతిని, నూతన ఆవిష్కరణలను మరియు నమ్మకాన్ని ఎగుమతి చేయాలి; తద్వారా ప్రతి చేనేత ఉత్పత్తిని 'బ్రాండ్ ఇండియా' రాయబారిగా మార్చాలి. చేనేత పరిశ్రమ భారతదేశ అతిపెద్ద కుటీర పరిశ్రమ. ఇది 35 లక్షలకు పైగా నేత కార్మికులు, అనుబంధ కార్మికుల జీవనోపాధికి ఊతమిస్తోంది. వీరిలో దాదాపు 72 శాతం మంది మహిళలే ఉన్నారు. గత దశాబ్ద కాలంలో, ప్రభుత్వం ముడి పదార్థాల సరఫరా పథకం, 797 చేనేత క్లస్టర్లు, 1.24 లక్షలకు పైగా ఆధునిక మగ్గాలు, దాదాపు 97,000 మంది చేతి వృత్తిదారులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ద్వారా ఈ రంగాన్ని బలోపేతం చేసింది. అలాగే.. ప్రొడ్యూసర్ కంపెనీలు, జీఐ ట్యాగ్ ఉన్న ఉత్పత్తులు, హ్యాండ్లూమ్ మార్క్, ఇండియా హ్యాండ్మేడ్ సర్టిఫికేషన్, అర్బన్ హాట్లు, డిజైన్ రిసోర్స్ సెంటర్ల వంటి కార్యక్రమాలతో ఈ రంగం బలోపేతమైంది. నేడు, 29 నేత కార్మికుల సేవా కేంద్రాలు శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, డిజైన్ అభివృద్ధి, ముడి పదార్థాల సహాయం, మార్కెట్ అనుసంధానాల ద్వారా పూర్తిస్థాయి మద్దతును అందిస్తున్నాయి. అలాగే, అధునాతన శిక్షణను అందించేందుకు మరియు ప్రత్యేకమైన, అధిక విలువ కలిగిన చేనేత ఉత్పత్తులను అభివృద్ధికి 11 ఇండియన్ ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ సంస్థలను బలోపేతం చేస్తున్నారు. ఈ కార్యక్రమాలు చేనేతను ఒక సంక్షేమ కార్యక్రమంగా చూడటం నుంచి ప్రపంచ స్థాయిలో పోటీపడే సృజనాత్మక పరిశ్రమగా మార్చే దిశగా వచ్చిన మార్పును సూచిస్తున్నాయి. రాబోయే జాతీయ చేనేత మరియు హస్తకళల కార్యక్రమం 500కు పైగా జిల్లాల్లోని 1,800 క్లస్టర్లను బలోపేతం చేస్తుంది. ఇది 65 లక్షల మంది నేత కార్మికులకు, చేతివృత్తిదారులకు లబ్ధి చేకూరుస్తుంది. 'హ్యాండ్మేడ్ ఇన్ ఇండియా'ను ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన బ్రాండ్గా నిలబెడుతుంది. భారతదేశ చేనేత ప్రయాణంలో ఆవిష్కరణ ఎల్లప్పుడూ ఒక అంతర్భాగంగా ఉంది. మహాత్మా గాంధీ అంబర్ చరఖా మరింత సమర్థవంతంగా నూలు వడకడాన్ని సులభతరం, వేగవంతం చేసి స్వావలంబన లక్ష్యాన్ని ముందుకు నడిపించింది. ఇటీవలే, అస్సాంలోని మైనా మగ్గం మరియు శివసాగర్లో అభివృద్ధి చేసిన చిత్రరంజన్ చేనేత మగ్గం, మెరుగైన మగ్గం రూపకల్పన నేతను ఎంత సులభతరం, మరింత ఉత్పాదకంగా చేయగలదో చూపించాయి. ఈ వారసత్వాన్ని కొనసాగిస్తూ, ఇండియన్ ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ సహకారంతో స్థాపించిన 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ', దివ్యాంగులతో సహా ఇతరుల కోసం శారీరక శ్రమను తగ్గించి, ఉత్పాదకతను మెరుగుపరిచే తేలికైన, బలమైన మరియు ఉపయోగించేందుకు సులభమైన మగ్గాలను అభివృద్ధి చేస్తోంది. ఈ కేంద్రం ఆధ్వర్యంలో, 'హ్యాండ్లూమ్ 4.0' కార్యక్రమం ఉత్పాదకత, నాణ్యత, నిర్వహణ పర్యవేక్షణకు డిజిటల్ సాధనాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ను ఉపయోగిస్తుంది. దీనిని రాష్ట్రాల వ్యాప్తంగా విస్తరించే ముందు 100 మగ్గాలతో పైలట్ ప్రాజెక్ట్ ను అమలు చేస్తున్నారు.సాంకేతికత చేనేత కార్మికుడికి సాధికారత కల్పించాలి తప్పా, అతని స్థానాన్ని ఆక్రమించకూడదు. విజియోఎన్ఎక్స్టి వంటి వేదికలు డిమాండ్ను అంచనా వేయడానికి, డిజైన్ ట్రెండ్లను గుర్తించడానికి, అసలైన చేనేత ఉత్పత్తుల ప్రామాణికతను ధృవీకరించడానికి, నేత కార్మికులను నేరుగా ప్రపంచ మార్కెట్లతో అనుసంధానించేందుకు సహాయపడతాయి. అదే సమయంలో, ప్రీమియం పట్టు, సహజ దారాలు, సుస్థిర నారలు, వినూత్న మిశ్రమాలలోకి ఉత్పత్తులను విస్తరించి అధిక విలువ గల ఉత్పత్తులను సృష్టించి, కొత్త మార్కెట్ల అవకాశాలను అందుకోవచ్చు. మెరుగైన బ్రాండింగ్, విలువ జోడింపు, నేరుగా మార్కెట్ అందుబాటుతో ఈ ఆవిష్కరణలు నేత కార్మికుల ఆదాయాలను పెంచుతాయి. రాబోయే సంవత్సరాల్లో ప్రతి నేత కార్మికుడు నెలకు రూ.50,000 గౌరవప్రదమైన, ఆశాజనకమైన ఆదాయాన్ని పొందేలా చేయడమే మా లక్ష్యం. చేనేత పరిశ్రమ భవిష్యత్తు చాలా వరకు మార్కెట్ల ఆలోచనా విధానం పై ఆధారపడి ఉంటుంది. మన నేత కార్మికులు కేవలం శ్రామికులు మాత్రమే కాదు. వారు పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు, విలువ సృష్టికర్తలు. బ్రాండ్లను నిర్మించుకోవడానికి, విలువ శ్రేణిలో వృద్ధి చెందేందుకు, ప్రపంచ మార్కెట్లను చేరుకోవడానికి వారికి అవకాశం కల్పించి, మనం చేనేతను భారతదేశ అత్యంత చైతన్యవంతమైన సృజనాత్మక పరిశ్రమలలో ఒకటిగా మార్చవచ్చు. నేత తదుపరి అధ్యాయాన్ని తీర్చిదిద్దడానికి వారసత్వాన్ని–సాంకేతికతను, సృజనాత్మకతను–వ్యాపార నైపుణ్యాన్ని కలపాలని భారతీయ యువతకు ఇది ఒక పిలుపు. ఈ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా, మన నేత కార్మికులను మన వారసత్వ సంరక్షకులుగా మాత్రమే కాకుండా, భారత ప్రగతికి రూపశిల్పులుగా కూడా గౌరవిద్దాం. చేనేతను మన దైనందిన జీవితంలో ఒక భాగంగా చేసుకుందాం. మనం కొనే, ధరించే ప్రతి చేనేత వస్తువు ఒక నేత కార్మికుని జీవనోపాధిని బలపరుస్తుంది. సంప్రదాయాన్ని పరిరక్షిస్తుంది. భారతదేశ గాథను ప్రపంచానికి చాటిచెబుతుంది. చేనేతను ఎంచుకోవడం ద్వారా, మనం మన వారసత్వాన్ని ధరించడమే కాదు – వికసిత భారత్ భవిష్యత్తును నేయడంలో సహాయపడతాం.



రచయిత –
శ్రీ గిరిరాజ్ సింగ్,
కేంద్ర జౌళి శాఖ మంత్రి,
భారత ప్రభుత్వం

## నావాబుపేట లో ఘనంగా అమ్మవార్లకు ఆషాడ సారె...



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 6( వార్త ప్రభ )** ఆషాడ మహోత్సవాల లో భాగంగా పెనుగంచిప్రోలు మండలం లో ని నవాబుపేటగ్రామం లో వేంచేసి ఉన్న ముత్యాలమ్మ అమ్మ వారు, పరమేశ్వరి అమ్మ వారు ,పోలేరమ్మ అమ్మ వారు , అంకమ్మ అమ్మవారు , గంటాలమ్మ అమ్మ వారు , పోతురాజుల వాళ్లకు వేద పండితులు తమ్మెర సుబ్రహ్మణ్యేశ్వర శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ మేళ తాళాలు మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా గురువారం నవాబుపేట గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో అమ్మవార్ల ఆలయానికి చేరుకొని అమ్మవార్ల ను దర్శించుకున్న అనంతరం ఆషాడ సారెసమర్పించారు .వేద పండితులు అర్చక స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి అమ్మవారి వేద ఆశీస్సులు అందజేశారు .అనంతరం ఆలయ అధికారులు ఉచిత ప్రసాదం పంపిణీ చేశారు. ఆలయ కమిటీ వారు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షించారు .దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

చేనేతకు చేయూత.. నేతన్నల కుటుంబాలకు ఆర్థిక భరోసా

## నేతన్నల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం**



**రామచంద్రపురం: జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి**చేనేత కార్మికులకు ఆర్థిక భరోసా కల్పించి, వారికి గౌరవప్రదమైన జీవనం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. రామ చంద్రపురం నియోజకవర్గంలోని కే.గంగవరం మండలం అద్దంపల్లి గ్రామంలో గురువారం నేతన్నలతో ముఖాముఖి సమావేశం నిర్వహించి వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసు కున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేత రంగాన్ని పునరుజ్జీవింపజేయడానికి కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చీరాలలో అర్హులైన నేతన్నలకు ఏడాదికి రూ.25 వేల ఆర్థిక సాయం అందించే ప్రతిష్టాత్మక పథకాన్ని ప్రారంభించడం చేనేత కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తుందన్నారు.చేనేత కార్మికుల శ్రమకు తగిన గౌరవం దక్కేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. మగ్గంపై పనిచేసే నేతన్నలకు 200 యూనిట్ల వరకు, మరమగ్గంపై పనిచేసే వారికి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అంతేకాకుండా ముద్ర రుణాలు, త్రిఫ్ట్ ఫండ్ నిధులు వంటి పథకాల ద్వారా చేనేత కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.చేనేత వస్త్రాలను కొనుగోలు చేయడం ద్వారా మన సంస్కృతిని, సంప్రదాయాన్ని కాపాడటమే కాకుండా వేలాది నేతన్న కుటుంబాలకు ఉపాధి కల్పించిన వారమవుతామని చెప్పారు. ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి స్థానిక నేతన్నలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.అనంతరం వాసంశెట్టి సత్యం స్వయంగా చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి నేతన్నలకు ప్రోత్సాహం అందించారు. దీంతో చేనేత కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, మంత్రి వాసంశెట్టి సుభాష్ కు, వాసంశెట్టి సత్యంకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కే.గంగవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్ కూటమి పార్టీ నాయకులు, చేనేత కార్మికులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న పత్రికలు పిరియాడికల్స్ విస్తరణకు, సదుపాయాల కల్పనకు కార్పొరేషన్ ఏర్పాటు చేయండి.

**– ఆంధ్రప్రదేశ్ మధ్యతరహా చిన్న దిన పత్రికలు, పిరియాడికల్ జర్నలిస్ట్ అసోసియేషన్ వినతి**



**అమరావతి, జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి :** రాష్ట్రంలోని చిన్న పత్రికలు పీరియాడికల్స్ ఎదుర్కొంటున్న సమస్యల గురించి సమాచార శాఖ డైరెక్టర్ సానుకూలంగా స్పందించారు.ఆంధ్రప్రదేశ్ మధ్యతరహా చిన్న దినపత్రికలు పీరియాడికల్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు ఆయనను కలిసి తమ సమస్యలను వివరించారు. చిన్న పత్రికలు పీరియాడికల్స్ విస్తరణకు, సదుపాయాల కల్పనకు ఉపయోగపడే రీతిలో ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అవసరమని వివరించారు. రాష్ట్రం ఉమ్మడిగా ఉన్న సమయంలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిన్న పత్రికలకు 30 శాతం ప్రకటనలు ఇవ్వాలని చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. పత్రికల రెగ్యులారిటీకి జాతీయస్థాయిలో సమాచార శాఖ అనుసరిస్తున్న పద్ధతిని పాటించాలని కోరారు. వీఐపీలు, ప్రముఖ వ్యక్తులు పర్యటనలకు విచ్చేసిన సందర్భంలో, ప్రధాన సంఘటనలు జరిగిన సందర్భంలో చిన్న పత్రికల జర్నలిస్టులకు వార్తల కవరేజీ విషయంలో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు ప్రమాద బీమా సదుపాయం కల్పించాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలపై వివరంగా తెలుసుకున్న డైరెక్టర్ ఆ సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. సచివాలయంలో సమాచార శాఖ డైరెక్టర్ ను కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ మధ్యతరహా చిన్న దినపత్రికలు పీరియాడికల్స్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పి హుస్సేన్ ఖాన్, కే.కలిమిశ్రీలు ఉన్నారు

## బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు డి. గిరివర్ధన్ రెడ్డి ఘన సత్కారం

**అభినందనలు తెలిపిన బీజేపీ నాయకుడు నల్ల జయశంకర్ గౌడ్ మరియు బృందం**
**గిరివర్ధన్ రెడ్డి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్ష**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 6, (వార్తాప్రభ) :** భారతీయ జనతా పార్టీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా నియామకమైన డి. గిరివర్ధన్ రెడ్డిని పార్టీ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. సీనియర్ బీజేపీ నాయకుడు నల్ల జయశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకుల బృందం ఆయనను కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు అందజేసింది. ఈ సందర్భంగా నల్ల జయశంకర్ గౌడ్ మాట్లాడుతూ.. డి. గిరివర్ధన్ రెడ్డి నాయకత్వంలో మేడ్చల్ అర్బన్ జిల్లాలో భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీని విజయపథంలో ముందుకు నడిపిస్తూ, క్షేత్రస్థాయి కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటూ స్ఫూర్తిదాయకమైన నాయకత్వాన్ని అందిస్తారని ఆకాంక్షించారు. ఆయన పదవీకాలం విజయవంతంగా కొనసాగాలని, పార్టీ జిల్లాలో మరిన్ని రాజకీయ విజయాలను సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బీజేపీ నాయకురాలు ఝాన్సీ, మాజీ మహిళా మోర్చా అధ్యక్షురాలు నాగమణి, రమేష్ వేముల, పులి బలరాం, కీర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొని డి. గిరివర్ధన్ రెడ్డికి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

- ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై సీఎం సమక్షంలో జరిగే సమావేశంలో చర్చిస్తాం.
- వయోపరిమితి 62 సం.కు పెంపుపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకునేలా కృషి చేస్తాం.
- ఏపీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ అలపర్తి విద్యాసాగర్





**విజయవాడ, జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి** గవర్నమెంట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొనే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు కృషిచేస్తానని.. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 60 నుండి 62 సంవత్సరాలకు పెంపుపై త్వరలో ముఖ్యమంత్రి సమక్షంలో జరగనున్న సమావేశంలో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకునే విధంగా కృషి చేస్తానని ఎపి జేఏసి చైర్మన్ ఎ.విద్యాసాగర్ తెలిపారు. ప్రభుత్వ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం గురువారం విజయవాడ గాంధీనగర్లోని ఎన్జీవో హోమ్లో జరిగింది. సమావేశం అనంతరం ఏపీ ఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఏపీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ అలపర్తి విద్యాసాగర్, ఎన్ జి జి ఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి వి రమణ, ఔట్ సోర్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ఉద్యోగుల సమస్యలు, న్యాయమైన డిమాండ్లకు సంబంధించిన వినతిపత్రాన్ని అందజేశారు.వినతిపత్రాన్ని స్వీకరించిన అనంతరం అలపర్తి విద్యాసాగర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తామని తెలిపారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పదవీ విరమణ వయోపరిమితిని 60 సంవత్సరాల నుంచి 62 సంవత్సరాలకు పెంచాలన్న డిమాండ్ సహా ఉద్యోగుల ప్రధాన సమస్యలన్నింటినీ ఇటీవల జరిగిన మంత్రుల బృందం సమావేశంలో చర్చించడం జరిగిందని తెలిపారు. త్వరలో ముఖ్యమంత్రి సమక్షంలో ఉద్యోగుల డిమాండ్లపై జరిగే సమావేశంలో ఈ విషయాన్ని ప్రస్తావించి ప్రభుత్వం ఈ అంశాలపై సానుకూల నిర్ణయం తీసుకునేలా మా వంతు ప్రయత్నం చేస్తామని అలపర్తి విద్యాసాగర్ పేర్కొన్నారు.అలాగే, కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలకు అనుగుణంగా ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ప్రయోజనాలే ధ్యేయంగా ఎపి జేఏసి అడుగులు వేస్తుందని ముఖ్యమంత్రి సమక్షంలో జరిగే సమావేశంలో పిఆర్సి చైర్మన్ నియామకం ఐ ఆర్ మంజూరు డి ఏ బకాయిలు విడుదల పెండింగ్ బిల్లుల చెల్లింపు టీచర్స్ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం వంటి విషయాల పై ప్రభుత్వం నుండి సానుకూల స్పందన ఉంటుందని ఆశాభావం తో ఉన్నామని లేని పక్షం లో తదుపరి కార్యాచరణ కు జే ఏ సి నాయకులు సిద్ధంగా ఉన్నారని విద్యాసాగర్ తెలిపారు. కార్యక్రమంలో గవర్నమెంట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పాణ్యం వేణు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగభూషణం, రత్నం, వెంకటేశ్వరరావు, సంతోష్, హైమావతి, కళ్యాణి, మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే యార్లగడ్డ చొరవతో బుద్దవరం రోడ్డుకు మోక్షం





**గన్నవరం :జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి** సోషల్ మీడియాలో ఓయువకుడు పెట్టిన పోస్టుకు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ స్పందించి రహదారి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించారు. గన్నవరం పట్టణంలోని బుద్దవరం రోడ్డు పెద్ద పెద్ద గుంతలు పడి వర్షపు నీరు నిలిచిపోవడంతో అధ్వాన్నంగా మారి రాకపోకలకు ఇబ్బంది కరంగా మారింది. ఈ సమస్యను స్థానికులు ఫొటోలతో సహా సోషల్ మీడియాలో పెట్టడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే యార్లగడ్డ రహదారి పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. గన్నవరం విజయవాడ ప్రధాన రహదారిపై బుద్దవరం బస్టాప్ వద్ద నుండి గన్నవరం బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు సుమారు 780 మీటర్ల మేరకు రహదారి పునర్నిర్మాణానికి నిధులు మంజూరు1 చేయించి వెంటనే నిర్మాణ పనులను మొదలుపెట్టారు. ప్రస్తుతం రహదారి గుంటల్ని సరిచేసి రెండు పొరల వెట్ మిక్స్ ని పరిచారు. దీనిపైన తారుతో మరో లేయర్ వేయనున్నారు. ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న తన సమస్యను కేవలం సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ కు స్పందించి రహదారి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే వెంకట్రావుకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## బిడ్డకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి



**చేజర్ల ఆగష్టు 06 (వార్తాప్రభ)** తల్లిపాలు వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా గురువారం పుట్టుపల్లి గ్రామంలో తల్లులు గర్భవతులు బాలింతలకు తల్లిపాలపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గర్భవతిగా ఉన్నప్పుడు నుంచి తల్లి మంచి పోషకాహారం తీసుకున్నట్లయితే డెలివరీ అయిన తరువాత బిడ్డకు సరిపోయినన్ని తల్లిపాలు ఉంటాయని అలాగే పిల్లలకు పాలు పట్టించేటప్పుడు తల్లి తగిన జాగ్రత్తలు తీసుకుని పాలు పట్టించవలెనని ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఇతర ఏ ఆహార పదార్థాలు ఇవ్వకూడదని ఏడవ నెల నుండి బాలామృతం మరియు ప్రొటీన్లు ఉన్నటువంటి గుడ్డు పాలు ఆహారాలను పిల్లలకు అనుబంధంగా ఇవ్వాలని తల్లులందరికీ సూపర్వైజర్ ఎం.పద్మ తెలిపారు.ఈ కార్యక్రమం నందు ఎంఎల్ హెచ్పి ఏఎన్ఎం అంగన్వాడీ కార్యకర్త ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ముర్రెపాలు బిడ్డకు సహజమైన తొలి టీకా

**తొలి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి: డాక్టర్ పి. శ్రీదేవి**




**విజయవాడ, జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి:** ప్రసవం అనంతరం మొదటి గంటలోనే తల్లిపాలను బిడ్డకు అందించడం ఎంతో ముఖ్యమని, పుట్టిన వెంటనే వచ్చే పసుపు రంగు ముర్రెపాలు శిశువుకు సహజమైన తొలి టీకా వంటివని ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ పి. శ్రీదేవి తెలిపారు. ముర్రెపాలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచే ప్రతిరక్షకాలు, మాంసకృత్తులు, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయని పేర్కొన్నారు.ప్రపంచ తల్లిపాల వారోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ బెంజ్ సర్కిల్లోని వాసవ్య నర్సింగ్ హోంలో గురువారం డాక్టర్ సమరం అధ్యక్షతన ఆరోగ్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీదేవి 'తల్లిపాల ప్రాముఖ్యత' అంశంపై ప్రసంగించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ, యునిసెఫ్ మార్గదర్శకాల ప్రకారం శిశువుకు తొలి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. ఈ కాలంలో నీరు, తేనె, గ్లూకోజ్ నీరు, పాలపొడి లేదా ఇతర ఆహార పదార్థాలు ఇవ్వకూడదన్నారు. ఆరు నెలల తర్వాత అనుబంధ ఆహారం ప్రారంభించినప్పటికీ రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలను కొనసాగించడం ఉత్తమమని వివరించారు.తల్లిపాలు శిశువుకు సంపూర్ణ ఆహారాన్ని అందించడంతోపాటు అనేక అంటువ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయని తెలిపారు. విరేచనాలు, న్యుమోనియా, చెవి ఇన్ఫెక్షన్లు, అలర్జీలు వంటి సమస్యల ముప్పును తగ్గిస్తాయన్నారు. శిశువు మెదడు ఎదుగుదల, జ్ఞాపకశక్తి, తెలివితేటలు, శారీరక వికాసానికి దోహదపడతాయని చెప్పారు. భవిష్యత్తులో ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బులు వచ్చే అవకాశాలను కూడా తగ్గిస్తాయని పేర్కొన్నారు

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తి



**మల్కాజిగిరి : జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి** తెలంగాణ సిద్ధాంతకర్త, విద్యావేత్త ప్రొఫెసర్ కె. జయశంకర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మల్కాజిగిరి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బండి రాజు అన్నారు. కళాశాలలో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ బండి రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ చేసిన త్యాగాలు, ఉద్యమానికి అందించిన సిద్ధాంతపరమైన బలం చిరస్మరణీయమని అన్నారు. విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ప్రతి విద్యార్థికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.అర్థశాస్త్రం, రాజనీతి శాస్త్రం, సాంస్కృతిక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. అడవి రాజు, అర్థశాస్త్ర అధ్యాపకులు డా. ఎల్ల ప్రదీప్, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డా. శీలం యాదగిరి ప్రొఫెసర్ జయశంకర్ జీవిత విశేషాలు, తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రను వివరించారు. అనంతరం విద్యార్థులు తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రతిబింబించే గీతాలాపనతో జయశంకర్ సార్ కు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కళాశాల ఐక్యూఏసి కో ఆర్డినేటర్ డాక్టర్ రాజేశ్ కుమార్, అకడమిక్ కో ఆర్డినేటర్ గుణాకర్, డాక్టర్ మల్లిక, కల్చరల్ విభాగ కో ఆర్డినేటర్ పి. శైలజ, డా హరిత, డా లలిత, ప్రొ వెంకట రెడ్డి, డా జగన్, వనజ, డా అహల్య, డా స్వాతి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి రైన్ కోట్లు అందజేత

సామాజిక సేవలో ఎప్పుడు ముందుండే గరికపాటి శివ



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 06(వార్తా ప్రభ ప్రతినిధి):**సామాజిక సేవా దృక్పథంతో సేవలందిస్తున్నారు తెలుగు యువత నాయకులు, ఇబ్రహింపట్నం క్లస్టర్ ఇంచార్జ్ గరికపాటి శివ.కరోనా సమయంలో ఉచితంగా ఆక్సిజన్ సిలిండర్లు అందించి ఎంతో మంది ప్రాణాలు కాపాడిన ఆయన మరోసారి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. నిత్యం ప్రజల రక్షణ కొరకు కష్టపడే ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ఎదుర్కొంటున్నారు. వర్షాకాలం కావడంతో విధులు నిర్వహిస్తున్న సమయంలో ఇబ్బందులు పడుతున్నాయి. ట్రాఫిక్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ కృష్ణ ద్వారా తెలుసుకున్న తెలుగు యువత సెక్రటరీ, ఇబ్రహీంపట్నం మండల క్లస్టర్ గరికపాటి శివ ట్రాఫిక్ సిబ్బందికి రైన్ కోట్లు అందజేశారు. సామాజిక సేవ దృక్పథంతో సేవలందిస్తున్న గరికపాటి శివ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. కరోనా సమయంలో వలస కార్మికులకు భోజనాలు పెట్టి అన్న దాత అయ్యారు అంతేకాకుండా అనాథాశ్రమాలకు, వికలాంగ విద్యార్థులకు ఆహారం పంపిణీ చేస్తున్నారు.

## కష్టంలో చేయూత సీఎం రిలీఫ్ ఫండ్

ఇబ్రహీంపట్నంలో లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన జంపాల సీతారామయ్య



**ఇబ్రహీంపట్నం , ఆగస్టు 06(వార్తా ప్రభ ప్రతినిధి):** కష్ట కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి చేయూతనిస్తుందని తెలిపారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య.ఇబ్రహీంపట్నం కు చెందిన పొందుగుల కృష్ణారావు, బొగ్గు హాసిని అనారోగ్యంతో, ఆర్థిక భారంతో చికిత్స కోసం ప్రభుత్వం నుండి సహాయం అందించాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య సంప్రదించారు. స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ విజ్ఞప్తి చేసి ముఖ్యమంత్రి సహాయ నిధికి రిఫర్ చేశారు జంపాల. దీంతో వారికి ఒకరికి 69,277, మరొకరికి 1,53,013 సిఎంఆర్ ఫండ్ శాంక్షన్ అయింది. గురువారం తన కార్యాలయంలో వారికి చెక్కులు అందించారు జంపాల. దీంతో లబ్ధిదారులు జంపాల సీతారామయ్య, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జంపాల సీతారామయ్య మాట్లాడుతూ కష్టమంటే వెంటనే స్పందించే మనసున్న వ్యక్తి ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ అన్నారు, ఆయన సహృదయంతో మైలవరం నియోజకవర్గంలో అత్యధికంగా 20 కోట్లకు పైగా ముఖ్యమంత్రి సహాయ నిధులు తీసుకురాగలిగారన్నారు.

# ఎముకలు,కీళ్ళు సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి.

● లీ ఫౌండేషన్ అధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం.● ఎముకలు,కీళ్ల ధృఢత్వానికి మెరుగైన ఆహారం తీసుకోవాలి ● - లీ ఫౌండేషన్ ట్రస్టీ ఆళ్ళ లీలారాణి..

**హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు6 ::**ఎముకలు,కీళ్ళు సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని,ప్రతి ఒక్కరు వ్యక్తిగతంగా ఆరోగ్యాన్ని కాపాడుకొవాలని లీ ఫౌండేషన్ ట్రస్టీ ఆళ్ళ లీలారాణి పిలుపునిచ్చారు.లీ ఫౌండేషన్ మరియు చందా పేట అనుపమ గౌడ్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని నాంపల్లిలో ఉన్న అనుపమ కళ్యాణ మండపంలో ఉచిత ఎముకలు మరియు కీళ్ల ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో ప్రధానంగా 150 మందికి పైగా ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరంలో ముఖ్యంగా మానవమితి కొలతలు (ఆంత్రోపోమెట్రిక్), నడుము మరియు పండ్లు చుట్టుకొలత, చేతి పట్టు బలం (హ్యాండ్ గ్రిప్), హిమోగ్లోబిన్, రాండమ్ బ్లడ్ షుగర్, రక్తపోటు (బీపీ), శరీర ఉష్ణోగ్రత, బాడీ కంపోజిషన్ మరియు బోన్ మినరల్ డెన్సిటీ (ఎముకల సాంద్రత) పరీక్షలు చేశారు.వైద్య సహాయం: పరీక్షల అనంతరం వైద్యులు మరియు న్యూట్రిషనిస్ట్‌లు రిపోర్టులను పరిశీలించి, ఆరోగ్యాన్ని ఎలా మెరుగుపరుచుకోవాలో వివరించారు. రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లీ ఫౌండేషన్ ట్రస్టీ ఆళ్ళ లీలారాణి మాట్లాడుతూ ప్రజలు నిత్యం ఆహార విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.కీళ్లు,ఎముకలు పటుత్వానికి




మెరుగైన,నాణ్యమైన పదార్థాలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ మేనేజర్ సురేష్, క్యాంప్ కోఆర్డినేటర్లు జయలక్ష్మి, సరోజిని.వైద్య బృందం: క్లినికల్ న్యూట్రిషనిస్ట్‌లు మాధురి, శివ ప్రియ, శాంతి, క్లినికల్ ఫార్మాసిస్ట్ యువరాజ్.ఇతర సభ్యులు: లీ ఫౌండేషన్ ప్రతినిధులు గౌరవ్, అజిత్ మరియు వారి బృందం.ట్రస్ట్ ప్రతినిధులు: అనుపమ గౌడ్ ట్రస్ట్ ప్రెసిడెంట్ ఆనంద కుమార్, బీఎం శాల స్కూల్ ప్రెసిడెంట్ దుర్గా ప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డీఎస్సీని దోపిడీకి వేదికగా మార్చిన కూటమి ప్రభుత్వం

● నిరుద్యోగ యువత భవిష్యత్తుతో చెలగాటం.● అక్రమాలపై న్యాయ విచారణ జరిగే వరకు వైఎస్సార్‌సీపీ పోరాటం ఆగదు ● స్పోర్ట్స్ కోటా నియామకాలపై జీవోలతో పారదర్శకతకు తూట్లు ● మంత్రి లోకేష్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలి



**ఆత్మకూరు ఆగస్టు 06 (వార్తాప్రభ)** రాష్ట్రంలో మెగా డీఎస్సీ నియామకాలను కూటమి ప్రభుత్వం పూర్తిగా వివాదాస్పదంగా మార్చి, లక్షలాది మంది నిరుద్యోగ యువత ఆశలను దెబ్బతీసిందని వైఎస్సార్‌సీపీ నాయకులు తీవ్రంగా ధ్వజమెత్తారు.డీఎస్సీ నియామకాల్లో చోటుచేసుకున్నాయని ఆరోపణలు వస్తున్న అక్రమాలపై సమగ్ర న్యాయ విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేసింది.వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సూచనలతో ఆత్మకూరులోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన నాయకులు, అనంతరం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలాభిషేకం చేసి దీక్షలను ప్రారంభించారు.వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ ఆదిశేషయ్య, ఉదయగిరి నియోజకవర్గ పరిశీలకులు కూనం సుధాకర్ రెడ్డి, రాష్ట్ర మున్సిపల్ విభాగం కార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్ రెడ్డి, టీచర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మెట్టుకూరు సుబ్బారెడ్డి, జిల్లా బూత్ కమిటిల అధ్యక్షుడు బాలిరెడ్డి సుధాకర్ రెడ్డి, అనంతసాగరం మండల అధ్యక్షుడు బిజివేముల పిచ్చిరెడ్డి, తదితరులు దీక్షా శిబిరంలో పాల్గొన్న నాయకులు, యువత, విద్యార్థి విభాగ నాయకులకు పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు మాట్లాడుతూ, ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల ముందు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు--లోకేష్ ప్రభుత్వం, ఇప్పుడు అదే డీఎస్సీ నియామకాలను అనుమానాలు, ఆరోపణలు, వివాదాలకు కేంద్రంగా మార్చిందని మండిపడ్డారు.రాష్ట్రవ్యాప్తంగా అభ్యర్థులు తీవ్రమైన అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకుండా మౌనం పాటించడం వెనుక కారణమేంటని ప్రశ్నించారు.డీఎస్సీ నియామకాలపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నైతిక బాధ్యత వహించి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగ భృతి, మెగా జాబ్ క్యాలెండర్ పేరుతో యువతకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారని, ఇప్పుడు ఉద్యోగ నియామకాల విశ్వసనీయతనే ప్రశ్నార్థకంగా మార్చారని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రటరి పులిమి రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నిజంగా పారదర్శకతను విశ్వసిస్తే డీఎస్సీ మొత్తం ప్రక్రియను బహిర్గతం చేసి, అభ్యర్థులు లేవనెత్తిన ప్రతి సందేహానికి బహిరంగంగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయ నియామకాల విషయంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నెం.4 (యూత్ అడ్వాన్స్‌మెంట్, టూరిజం అండ్ కల్చర్ శాఖ) జీవో ఎంఎస్ నెం.47 (జనరల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ), తేదీ 19-04-2025, రాష్ట్రంలో తీవ్ర వివాదానికి దారితీశాయని విమర్శించారు.ఈ జీవోల ద్వారా ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారులకు 3 శాతం హారిజాంటల్ రిజర్వేషన్ కల్పించడంతో పాటు, స్పోర్ట్స్ కోటా కింద ఎంపికయ్యే అభ్యర్థులకు డీఎస్సీ పోటీ రాత పరీక్ష నుంచి మినహాయింపు ఇచ్చి, స్పోర్ట్స్ మెరిట్, క్రీడా ధ్రువపత్రాల ఆధారంగా రాష్ట్ర స్థాయి కమిటీ ద్వారా ఎంపిక చేసే విధానాన్ని తీసుకురావడం వల్ల పారదర్శకతపై సందేహాలు నెలకొన్నాయని పేర్కొన్నారు.మెగా డీఎస్సీ--2025లోని 16,347 పోస్టుల్లో 421 పోస్టులను స్పోర్ట్స్ కోటాకు కేటాయించడం, ఆ పోస్టుల ఎంపికకు పోటీ రాత పరీక్ష లేకపోవడం వల్ల ఏళ్ల తరబడి డీఎస్సీ కోసం సిద్ధమైన అభ్యర్థుల్లో తీవ్ర ఆందోళన నెలకొందని అన్నారు. స్పోర్ట్స్ కోటా కింద ఎంపికయ్యే అభ్యర్థులకు విద్యార్హతలు, ఏపీ టెట్/సీటెట్ తదితర అర్హతలు తప్పనిసరి అయినప్పటికీ, డీఎస్సీ పోటీ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వడంపై ప్రభుత్వం పూర్తి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.జీవోల అమలుపై స్వతంత్ర విచారణ జరిపించి, రాష్ట్ర స్థాయి ఎంపిక కమిటీ అనుసరించిన ప్రమాణాలను బహిర్గతం చేయాలని, నిజమైన అర్హులైన క్రీడాకారులకు, డీఎస్సీ అభ్యర్థులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. డీఎస్సీ నియామకాలలో పారదర్శకత నెలకొల్పి ప్రతి అభ్యర్థికి న్యాయం జరిగే వరకు వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రజా ఉద్యమాలు మరింత ఉధృతంగా కొనసాగుతాయని నాయకులు స్పష్టం చేశారు. తొలి రోజు దీక్షల్లో సంగం మండల కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి, నియోజకవర్గ ఇంటెలెక్చువల్ విభాగ అధ్యక్షుడు అంబవరపు కోటిరెడ్డి జిల్లా అధికార ప్రతినిధి కరిముల్లా నియోజకవర్గ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు కురపాటి వరప్రసాద్ రెడ్డి జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు మందిపాటి అజయ్ రెడ్డి మాజీ జడ్పీటీసీ సభ్యులు ఎం దేవసహాయం మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు రియాజ్ అహ్మద్ శంకరయ్య ప్రసాద్ మధురెడ్డి దగుమాటి వెంకటేశ్వర్లురెడ్డి జనార్ధన్ రెడ్డి యువజన విద్యార్థి విభాగం నాయకులు మహేంద్ర పొట్టయ్య బాలాజీ చరణ్ నాయబ్ మదన్ రవి వినయ్ రెడ్డి దానం అఖిల్ వర్ధన్ లోకేష్ మధన్మోహన్ రెడ్డి దేవసహాయం మహబూబ్ బాషా సుధాకర్ నరేష్ బ్రహ్మయ్య శంకరన్న చంద్రారెడ్డి ప్రసాద్ మధు రెడ్డి జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నోటి వినయ్ కుమార్ రెడ్డి నియోజకవర్గ మున్సిపల్ విభాగ అధ్యక్షుడు చెరుకూరు కామాక్షయ్య నాయుడు నియోజకవర్గ పంచాయతీ రాజ్ విభాగ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి పార్టీ ఉపాధ్యక్షులు ఆంద్రా సుబ్బారెడ్డి తోడేటి మణి ఇందూరు సురేంద్రరెడ్డి శంకర్ రెడ్డి పట్టణ మైనారిటి అధ్యక్షుడు మీరా మొహిద్దీన్ రహీం విష్ణు వర్ధన్ నందవరం ప్రతాప్ తిరుపతి రెడ్డి బి నారాయణ రెడ్డి పాలేటివెంగళ రెడ్డి శ్రీనివాసులునాయుడు తిరుపతిరెడ్డి బాలచెన్నయ్య జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైబర్ భద్రతపై అవగాహన కల్పించిన ఎస్సై రాజు



**జగ్గయ్యపేట ఆగష్టు 6 (వార్తప్రభ)** జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు సైబర్ భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం ఎస్సై రాజు నిర్వహించారు .గురువారం జగ్గయ్యపేట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జగ్గయ్యపేటలో విద్యార్థులకు సైబర్ నేరాల నివారణ మరియు డిజిటల్ భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రస్తుత కాలంలో జరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాలు, వాటి నుంచి రక్షణ పొందే మార్గాలపై సమగ్రంగా వివరించారు.ఈ సందర్భంగా యు పి ఐ ఫ్రాడ్స్, క్యూఆర్ కోడ్ స్కామ్స్, ఓటీపీ మోసాలు, కేవైసీ అప్‌డేట్ పేరుతో జరిగే మోసాలు, డిజిటల్ అరెస్ట్ స్కామ్, ఫేక్ లోన్ యాప్స్, పార్ట్‌టైమ్ జాబ్ ఫ్రాడ్స్, ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్ మరియు ట్రేడింగ్ స్కామ్స్, ఓఎల్ఎక్స్ /ఆన్‌లైన్ షాపింగ్ మోసాలు, ఫిషింగ్, విషింగ్, స్మిషింగ్, సోషల్ మీడియా హ్యాకింగ్, ఫేక్ లింకులు, మార్ఫింగ్, సైబర్ బులీయింగ్ వంటి పలు రకాల సైబర్ నేరాల గురించి విద్యార్థులకు వివరించారు.

అదేవిధంగా ఎం - కవచ్ 2 మొబైల్ సెక్యూరిటీ యాప్ గురించి వివరించి, మొబైల్ ఫోన్‌ను సైబర్ ముప్పుల నుంచి రక్షించుకోవడం, హానికరమైన యాప్‌లను గుర్తించడం, డిజిటల్ భద్రతను పెంపొందించుకోవడంలో ఈ యాప్ ఉపయోగ పడుతుందని తెలియజేశారు. అలాగే జార్చివర్ యాప్ గురించి అవగాహన కల్పిస్తూ, మొబైల్‌లో డౌన్‌లోడ్ అయిన ఫైళ్లు, ఏపీకే ఫైళ్లు మరియు అనుమానాస్పద ఫైళ్లను పరిశీలించేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుందని వివరించారు. తెలియని వ్యక్తులు పంపిన ఏపీకే ఫైళ్లు లేదా అనుమానాస్పద ఫైళ్లను ఇన్‌స్టాల్ చేయకుండా ముందుగా పరిశీలించాలని సూచించారు.విద్యార్థులు తమ బ్యాంకు ఖాతా వివరాలు, ఎటిఎం పిన్ , సి వి వి, ఓటీపీ లు, పాస్‌వర్డులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోకూడదని, తెలియని వ్యక్తులు పంపిన లింకులు, కోడ్‌లు, ఏపీకె ఫైళ్లు మరియు సందేహాస్పద యాప్‌లను క్లిక్ చేయకూడదని సూచించారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగిస్తూ, వ్యక్తిగత సమాచారం, ఫోటోలు మరియు ఇతర గోప్యమైన వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు.సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్కు కాల్ చేయాలని లేదా ఒఒఒ.ఎఎవతీఒతీఅఎవ.ౌశీఙ.అఅ? వెబ్‌సైట్ ద్వారా వెంటనే ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు. సకాలంలో ఫిర్యాదు చేస్తే నష్టాన్ని నివారించే అవకాశం ఎక్కువగా ఉంటుందని వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఆసక్తిగా పాల్గొని సైబర్ భద్రతకు సంబంధించిన పలు సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు పోలీసు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు సైబర్ భద్రతపై విలువైన సూచనలు అందించారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహించి సైబర్ నేరాలపై ప్రజల్లో మరింత చైతన్యం తీసుకువస్తామని పోలీసులు తెలిపారు.

## యువత ప్రొ. జయశంకర్ చూపిన మార్గంలో తెలంగాణ అభివృద్ధికి కృషి చేయాలి

మాజీ కార్పొరేటర్ రాగం ఆధ్వర్యంలోఎమ్మెల్యే గాంధీ ఘన నివాళులు



**శేరిలింగంపల్లి,ఆగస్టు 6 (వార్తాప్రభ):**తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కె. జయశంకర్ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ సర్కిల్ (రైల్వే అండర్‌బ్రిడ్జి) వద్ద ఘనంగా నివాళులర్పించారు.మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పీఏసీ చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. యువత జయశంకర్ చూపిన మార్గంలో నడుస్తూ తెలంగాణ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు,ప్రజాప్రతినిధులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లి వేరియాలి

-శ్రీ పోచమ్మ దేవి పంచమ వార్షిక మహోత్సవంలో కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ప్రత్యేక పూజలు



. **శేరిలింగంపల్లి,ఆగస్టు 6 (వార్తాప్రభ):** హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ బస్తీలో శ్రీ పోచమ్మ దేవి పంచమి 5వ వార్షిక మహోత్సవం సందర్భంగా నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వి. జగదీశ్వర్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ పోచమ్మ దేవి అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖశాంతులు, ఆయురారోగ్యాలు,ఐశ్వర్యం వెల్లివిరియాలని,రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కనకమామిడి నరేందర్ గౌడ్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్ గుప్తా, పాండు ముదిరాజ్, దేవ, యలమంచి ఉదయ్ కిరణ్, హేమంత్ గౌడ్, బస్తీ అధ్యక్షుడు కేశవ్, స్థానిక నాయకులు,భక్తులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేయండి

-కమిషనర్ ఇతర అధికారులతో ఎమ్మెల్యే గాంధీ




**శేరిలింగంపల్లి,ఆగస్టు 6 (వార్తాప్రభ):**గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గుల్మొహార్ కాలనీలో నిర్వహించిన 'వన్ డే-వన్ వార్డ్' కార్యక్రమంలో పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ,సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ జి. సృజన, జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్, డీసీ సేవా ఇస్లావత్‌తో కలిసి కాలనీల సమస్యలు,అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. రోడ్లు, డ్రైనేజీలు, పార్కుల అభివృద్ధి, సీసీ రోడ్లు,నాలాల విస్తరణ, ఇంకుడు గుంతల ఏర్పాటు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని ఆరెకపూడి గాంధీ తెలిపారు.

## శ్రీ మహంకాళి బోనాల మహోత్సవానికి రాష్ట్ర మంత్రులకు ఆహ్వానం.

ఆహ్వానించిన నాగారం డివిజన్ కాంగ్రెస్ నాయకులు.

**నాగారం ఆగస్టు 06:(వార్తా ప్రభ)**నాగారం డివిజన్‌లో ఆగస్టు 9న జరగనున్న శ్రీ మహంకాళి బోనాల మహోత్సవాల సందర్భంగా నిర్వహించే పాలాహారం బండి ఊరేగింపు కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనరసింహ,పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి,మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క),రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు అనిల్ రెడ్డి,కందాడి అంజి రెడ్డిని నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాగారం డివిజన్ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ పంగ హరిబాబు,సీనియర్ నాయకులు చిన్నం రాజు,సత్తీష్ గౌడ్,గణపురం కొండల్ రెడ్డి, తాలీం పాల్గొన్నారు.



# 36వ వార్డులో ఇంటింటికి టీడీపీ.. ఆత్మీయ పలకరింపులతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

-సమస్యలు చెప్పగానే అధికారులకు ఫోన్లు చేస్తూ.. స్పాట్ లోనే స్పందిస్తున్న ఎమ్మెల్యే..



**గుడివాడ,ఆగష్టు 6 (వార్తాప్రభ) :** సమస్యల పరిష్కారం కోసం ఎదురు చూడొద్దు.. ఆర్టీజీఎస్ లో ఫిర్యాదు చెయ్యాలని ప్రజానీకానికి ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. ప్రజా శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. పట్టణంలో "ఇంటింటికి టీడీపీ" కార్యక్రమం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో విజయవంతంగా కొనసాగుతోంది. గురువారం ఉదయం 36వ వార్డులో ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణం మధ్య జరిగింది. ముందుగా నాగవరప్పాడు సెంటర్లోని స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే రాము, అక్కడి నుండి కాలువగట్టు రోడ్డు, వాసవి నగర్ తదితర ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు. ప్రచార కరపత్రాలను ఇంటింటికి అందజేస్తూ, ప్రభుత్వ పథకాలు సరిగా అందుతున్నాయా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వార్డులోని కొందరు ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వెంటనే సంబంధిత శాఖల అధికారులకు ఫోన్ చేసి స్పాట్ లోనే పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. మేము వచ్చే వరకు ఆగకుండా.. ఏదైనా సమస్య ఉంటే నేరుగా ఆర్టీజీఎస్ లో లేదా ప్రజావేదికలో ఫిర్యాదు చెయ్యాలని, సమస్య పరిష్కారానికి ప్రభుత్వ మరియు ప్రజా వేదిక వ్యవస్థలు పనిచేస్తాయని ప్రజలకు ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. ఈ పర్యటనలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహనరావు, వసంతవాడ దుర్గారావు, పంచమర్తి శ్రీనివాసరావు, మాదాల సురేష్, నిమ్మగడ్డ సత్యసాయి, కంచర్ల సుధాకర్, రామిదేని వేణు, ఇమ్మానుయేలు, చిత్తజల్లు నాని, రాజబోయిన వంశీ, 36వ వార్డు నాయకులు కొలుసు సతీష్ కుమార్, గొర్ల శ్రీలక్ష్మి, జి. ప్రసాద్, మెరుగుమాల బ్రహ్మయ్య, పెద్దిబోయన వెంకటేశ్వరరావు, లోయ శివాజీ, పల్లెబాట రాజా, వీర్ల వెంకటేశ్వరావు, సురేష్, మెరుగుమాల శివరామకృష్ణ, పలువురు కూటమి నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పొగాకు ధరలపై జగన్ తప్పుడు ఆరోపణలు

- కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు ఖండన.. గత ప్రభుత్వ హయాం కంటే ఇప్పుడే గరిష్ట ధర ఉంది..



**గుడివాడ,ఆగష్టు 6 (వార్తాప్రభ) :** దేవరాపల్లి పర్యటనలో పొగాకుకు గిట్టుబాటు ధర లేదని వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి చేసిన ఆరోపణలను కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు తీవ్రంగా ఖండించారు.

**గతం కంటే ఇప్పుడే ఎక్కువ ధర.. :** గొడ్డలి పార్టీ నేత హయాంలో గరిష్ఠంగా ఉన్న ధర కంటే కూడా కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఏటా పొగాకుకు ఎక్కువ ధరే వచ్చేలా చర్యలు తీసుకున్నామని ఆయన స్పష్టం చేశారు. రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు.

**అంతర్జాతీయ కారణాల వల్ల ధర నిర్ణయం.. :** అంతర్జాతీయ మార్కెట్, ఎగుమతులు, ఇతర కారణాల వల్లే పొగాకు ధర నిర్ణయం అవుతుందని మజ్జాడ నాగరాజు తెలిపారు. అయినప్పటికీ నిజాలను పక్కనపెట్టి నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

**చంద్రబాబు కృషి వల్లే న్యాయం.. :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా కేంద్రంతో మాట్లాడి, పలు సమావేశాలు నిర్వహించి పొగాకు రైతులకు న్యాయం చేసే దిశగా అడుగులు వేస్తున్నారని పేర్కొన్నారు. కానీ కావాలని గొడ్డలి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ లబ్ధి కోసం రైతులను రెచ్చగొట్టే ప్రయత్నాలు మానుకోవాలని, వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలని మజ్జాడ నాగరాజు హితవు పలికారు. ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, పొగాకు రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# తల్లితండ్రులు తలెత్తుకు తిరిగేలా ఎదగండి - కొప్పినీడి సూర్యప్రకాష్




**కృత్తివెన్ను,ఆగష్టు 6 (వార్తాప్రభ) :** భీమవరం డాక్టర్ సి ఎస్ ఎన్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ ఆడిటోరియం నందు శ్రీ విజ్ఞాన వేదిక వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 201 మరియు (ఏ ఐ ఎస్ బి) ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ సంయుక్త ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సుమారు 500 మంది విద్యార్థులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 201 క్యాబినెట్ సెక్రటరీ మరియు యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యుటీఎఫ్) రాష్ట్ర కౌన్సిలర్ కొప్పినీడి సూర్యప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులంతా చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఒక నియమ నిబంధనతో జీవితానికి తన కెరీర్ ను ఎంచుకొని దానికి తగిన రీతిగా ఎదగాలని తల్లిదండ్రుల పేరు ప్రతిష్టలు నిలబెట్టాలని సంఘంలో గౌరవంగా బ్రతకాలని మాదకద్రవ్యాలైనటువంటి గుట్కా సిగరెట్ మద్యం గంజాయి కోకైన్ డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తల్లితండ్రులు తమ బిడ్డలను చూసి తలెత్తుకు తిరిగేలా ఎదగాలని కోరారు. గవర్నర్ వాకర్ వడపు గోపి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే యువకులు చెడు అలవాట్లకు లోను కాకుండా అవేర్నెస్ కలిగి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ సదస్సులో డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ సత్యనారాయణ శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి హనుమంతరావు గ్రంధి ప్రసాద్ నల్ల బాబు నల్లం రఘుబాబు కురిసేటి గోపాలకృష్ణ డాక్టర్ నలిని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా పోస్ట్‌కు స్పందించిన ఎమ్మెల్యే యార్లగడ్డ..
# బుద్దవరం రహదారి పునర్నిర్మాణానికి శ్రీకారం





**గన్నవరం,ఆగష్టు 6 (వార్తాప్రభ) :** సోషల్ మీడియాలో ఓ యువకుడు చేసిన పోస్టుపై వెంటనే స్పందించిన ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చొరవతో బుద్దవరం రహదారి పునర్నిర్మాణ పనులకు నిధులు మంజూరయ్యాయి. గన్నవరం పట్టణంలోని బుద్దవరం రోడ్డు భారీ గుంతలతో, వర్షపు నీరు నిలిచిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ సమస్యను స్థానికులు ఫొటోలతో సహా సోషల్ మీడియాలో ప్రస్తావించగా, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడి రహదారి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించారు. గన్నవరం-- విజయవాడ ప్రధాన రహదారిపై బుద్దవరం బస్టాప్ నుంచి గన్నవరం బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు సుమారు 780 మీటర్ల మేర రహదారి పునర్నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం రహదారిలోని గుంతలను పూడ్చి రెండు పొరల వెట్ మిక్స్ పరిచారు. అనంతరం తారు (బిటుమిన్) లేయర్ వేసి పనులను పూర్తి చేయనున్నారు. ఎన్నాళ్లుగానో పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న సమస్యపై సోషల్ మీడియాలో వచ్చిన పోస్టుకు వెంటనే స్పందించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# సంక్షేమం ప్రతి గడపకు అభివృద్ధి ప్రతి పల్లెకు

● రెండేళ్ల కూటమి పాలన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నందిగామలో ఇంటింటి ప్రచారంలో గద్దె అనురాధ



**నందిగామ,ఆగష్టు 6 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "ఇంటింటికీ సంక్షేమం -- ఇంటింటికీ అభివృద్ధి" కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ లు కూటమి నాయకులతో కలిసి స్థానిక 6వ వార్డులో గురువారం డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో రాష్ట్రంలో, ముఖ్యంగా నందిగామ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేసిన సంక్షేమ పథకాలను కరపత్రాల రూపంలో ప్రజలకు అందజేశారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని వివరించారు. దేశం గర్వించేలా అమరావతి ఎకనామిక్ రీజియన్ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, అదే సమయంలో గ్రామాలు, పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పన, రహదారులు, తాగునీటి ప్రాజెక్టులు, ప్రజా సేవల విస్తరణకు విశేష కృషి చేస్తోందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. ప్రతి కుటుంబానికి చేరుతున్న సంక్షేమ ఫలితాలను వివరిస్తూ ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం, స్త్రీ శక్తి కార్యక్రమం ద్వారా మహిళలకు లభిస్తున్న అవకాశాలు, ఆర్థిక సాధికారత, మెరుగైన మౌలిక సదుపాయాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. మహిళల అభ్యున్నతి, కుటుంబ సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసమే ప్రభుత్వ బలమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం అనే రెండు చక్రాలపై రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తోందని ఎమ్మెల్యే అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ పారదర్శక పాలన అందిస్తున్న ప్రభుత్వానికి ప్రజల ఆదరణ రోజురోజుకూ పెరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాష్ట్ర కార్పొరేషన్ లో డైరెక్టర్లు, పార్టీ కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డీఎస్సీ లో జరిగిన అవకతవకలకు నిరసనగా వైయస్సార్ సీ.పీ. అధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు




**గుడివాడ,ఆగష్టు 6 (వార్తాప్రభ) :** డీఎస్సీ ప్రక్రియలో జరిగిన అవకతవకలకు నిరసనగా గుడివాడ ఆర్డీవో కార్యాలయాం వద్ద వైయస్సార్‌సీపీ శ్రేణులు, నిరుద్యోగ యువత ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు, నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. సరైన అర్హతలు, నిబంధనలు పాటించకుండా, కనీస పరీక్ష రాయని వారికి కూడా పోస్టులు కట్టబెట్టారని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణలో జరిగిన డీఎస్సీ ప్రక్రియ పూర్తిగా భ్రష్టుపట్టిపోయిందని, నిబంధనలకు తూట్లు పొడుస్తూ అడ్డూఅదుపు లేకుండా అక్రమాలు జరిగాయని ఆపార్టీ నాయకులు ఆరోపించారు, ముఖ్యంగా డీఎస్సీ స్కాంపై సమగ్రంగా నిజాలు నిగ్గు తేల్చేందుకు వెంటనే కేంద్రీయ దర్యాప్తు సంస్థ (CBI) చేత విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలన్నింటినీ విడుదల చేయాలని కోరారు. అలాగే ఎన్నికల హామీ మేరకు నిరుద్యోగ యువతందరికీ నెలకు రూ॥ 3,000 చొప్పున నిరుద్యోగ భృతిని తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, ఎంవి నారాయణరెడ్డి, నందివాడ మండల అధ్యక్షుడు పెయ్యల ఆదాము, గుడివాడ రూరల్ ఎంపీపీ గద్దె పుష్పరాణి, మట్ట జాన్‌విక్టర్, చిన్ని సత్యదుర్గ ప్రసాద్, కందుల నాగరాజు, గుళ్ళపూడి చంద్రశేఖర్, అడపా పండు, అడబాల అప్పారావు, లోయ రాజేష్, సింహాద్రి రాంబాబు, కొంకితల ఆంజనేయ ప్రసాద్, చుండూరు శేఖర్, చింతల భాస్కరరావు, రమణకుమార్, ఇూ కృష్ణమోహన్, చుండి బాబి, గుదే రవి, ఎస్ కే బాజీ, కరిముల్లా బేగ్, నూర్, గంటా శీను, అడపా హర్ష, వన్నెంరెడ్డి దినేష్, కె వి ఎస్ ప్రసాద్, క్రేన్ బాబి, గుడివాడ రూరల్ వైస్ ఎంపీపీ బట్టు నాగమల్లేశ్వరి, జ్యోతుల సత్యవేణి, రమీజా, కళావతి, సురేఖ, మూడేళ్ల ఉమా, రాణి, అల్లం రామ్మోహన్, మాదాసు వెంకటలక్ష్మి, హారిక, ఎం బాబు రాజేంద్ర ప్రసాద్, యార్లగడ్డ మహేష్, కుంచపర్తి సాయి, నిడుమోలు పెద్దులు, పాగోలు రాఘవులు, పాగోలు సుందరరావు, చింతాడి నాగూర్, ఆలీ బేగ్, సర్దార్ బెగ్, ఖాదర్ బెగ్, జీఎస్టీ భాష, అతావుల్లా ఖాన్, నగీన్, దినేష్, సాహిల్, రౌఫ్, హర్ష, 30వ వార్డు బాషా, 26వ నూర్బాషా, కరీముల, అజీష్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీపై అసత్య ప్రచారం..

● రిలే దీక్షలు ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్ర - గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి



**పల్నాడు,ఆగష్టు 6 (వార్తాప్రభ) :** మెగాడీఎస్సీపై నిరాధార ఆరోపణలు చేస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని రిలే నిరాహార దీక్షల పేరుతో పోలీసు వ్యవస్థపై రాజకీయ ఒత్తిడి తీసుకురావాలని ప్రయత్నించడం వైసీపీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని పల్నాడు జిల్లా టీడీపీ మీడియా కోఆర్డినేటర్ గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి తీవ్రంగా విమర్శించారు. ప్రజా సమస్యలను పూర్తిగా పక్కనబెట్టి ప్రతిరోజూ ఏదో ఒక వివాదాన్ని సృష్టించడం, అసత్య ప్రచారాలతో ప్రజలను గందరగోళానికి గురిచేయడం వైసీపీ నాయకులకు అలవాటుగా మారిందన్నారు. ప్రజలకు ఉపయోగపడే అంశాలపై మాట్లాడకుండా, రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వాన్ని, మంత్రులను, అధికారులను లక్ష్యంగా చేసుకుని నిరాధార ఆరోపణలు చేయడం దివాలాకోరు రాజకీయమని ఆయన అన్నారు. మెగా డీఎస్సీ నియామకాలపై ఎలాంటి ఆధారాలు లేకుండానే అవినీతి జరిగిందంటూ ప్రచారం చేసి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం పూర్తిగా హాస్యాస్పదమన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం పారదర్శకంగా మెగా డీఎస్సీ నిర్వహిస్తుంటే, దానిని జీర్ణించుకోలేక వైసీపీ నాయకులు కుట్రపూరితంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. నిజంగా ఆధారాలు ఉంటే చట్టబద్ధ సంస్థల ముందు ఉంచాలని, ప్రజలను రెచ్చగొట్టే రాజకీయాలు మానుకోవాలని సూచించారు. వైసీపీ పాలనలో ఏళ్ల తరబడి డీఎస్సీ నిర్వహించకుండా లక్షలాది మంది నిరుద్యోగుల భవిష్యత్తుతో చెలగాటం ఆడిన నాయకులకు, ఇప్పుడు మెగా డీఎస్సీపై మాట్లాడే నైతిక హక్కు లేదని గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. గతంలో ఉద్యోగాల భర్తీని నిర్లక్ష్యం చేసిన వారే ఇప్పుడు యువత పేరుతో మొసలి కన్నీరు కార్చడం ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. అలాగే డీఎస్పిపై చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాదని, చట్టబద్ధంగా విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులపై రాజకీయ ఒత్తిడి తీసుకురావాలనే ప్రయత్నమని ఆయన విమర్శించారు. చట్టం ముందు ఎవరూ అతీతులు కారని, ఎవరైనా తప్పు చేసి ఉంటే చట్ట ప్రకారమే విచారణ జరుగుతుందని స్పష్టం చేశారు. పోలీసు వ్యవస్థను రాజకీయ వేదికగా మార్చి అధికారులను బెదిరించే సంస్కృతిని ప్రజలు ఎప్పటికీ అంగీకరించరన్నారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో ప్రతిపక్ష నాయకులపై దాడులు, అక్రమ కేసులు, బెదిరింపులు, ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘనలు జరిగినప్పుడు మౌనంగా ఉన్న నాయకులు, ఇప్పుడు చట్టం తన పని చేస్తుంటే ప్రజల సానుభూతి కోసం దీక్షల పేరుతో రాజకీయ నాటకాలు ఆడడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలు ఇక అసత్య ప్రచారాలను నమ్మే పరిస్థితిలో లేరని, వాస్తవాలను గమనిస్తున్నారని గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మెగా డీఎస్సీపై తప్పుడు ప్రచారం, డీఎస్పిపై రాజకీయ దీక్షలు వంటి చర్యలు వైసీపీ నిరాశ, నిస్పృహకు నిదర్శనమని పేర్కొంటూ, ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని, చట్టాన్ని గౌరవించాలని వైసీపీ నాయకులకు హితవు పలికారు.

# జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే వేదిక



**పెద్దాపురం,ఆగష్టు 6 (వార్తాప్రభ) :** రామారావు పేటలో గల శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాలలో 32వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పెద్దాపురం డివిజన్ సైన్స్ ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రకాష్ విద్యాసంస్థల కార్యదర్శి, కారస్పాండెంట్ సి.హెచ్ విజయ ప్రకాష్ విచ్చేసారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశీలనా దృక్పథం, శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. ఈ కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన పెద్దాపురం డివిజన్ ఉపవిద్యాశాఖాధికారి ఈ. ప్రభాకర శర్మ మాట్లాడుతూ, జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా నైపుణ్యాలు, సమస్య పరిష్కార సామర్థ్యాన్ని పెంపొందించే గొప్ప వేదిక అని పేర్కొన్నారు. ప్రతి పాఠశాల నాణ్యమైన ప్రాజెక్టులను రూపొందించాలని సూచించారు. ఈ శిక్షణ తరగతులలో రిసోర్స్ పర్సన్ ప్రధాన ఇతివృత్తం, ఉప ఇతివృత్తాలు, ప్రాజెక్టుల ఎంపిక, నివేదిక తయారీ, ఆన్‌లైన్ నమోదు విధానంపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో కాజులూరు మండల విద్యాశాఖాధికారి డి.డెవిడ్,శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాల అకాడమిక్ కో-ఆర్డినేటర్ ప్రశాంతి , కల్చరల్ కో-ఆర్డినేటర్ ఉషా చైతన్య , జిల్లా అకాడమిక్ కో-ఆర్డినేటర్ కొప్పిశెట్టి వెంకటరావు,ఎం. సుదర్శనబాబు, సి.హెచ్. శ్రీనివాసరావు, కె.వి.కె. మహేశ్వరరావు, ఎం.కళ్యాణ చక్రవర్తి, జి.వి.వి. సత్యనారాయణ,సి.హెచ్. కిరణ్ కుమారి, స్వర్ణ కుమార్,జిల్లా సైన్స్ అధికారి కేసరి శ్రీనివాసరావు పాల్గొని ఉపాధ్యాయులకు శిక్షణ అందించారు.

# జనన--మరణాల రిజిస్టర్‌లో అక్రమ మార్పులు. చేసిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు

● సంతృప్తి వ్యక్తం చేసిన లోకాయుక్త. ● అవనిగడ్డ పంచాయతీలో జరిగిన అక్రమాలపై సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ పోరాట ఫలితం.



**అవనిగడ్డ,ఆగష్టు 6 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ లోకయుక్త లో నమోదైన ఫిర్యాదు నెంబర్ 4452 /2016 / బి 1 లో సంబంధిత శాఖ నిర్వహించిన సమగ్ర శాఖా పరమైన విచారణలో ఆరోపణలు రుజువై, సంబంధిత ప్రజా సేవకులపై తీసుకున్న తగిన క్రమశిక్షణ చర్యలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ జస్టిస్ పి.రజనీ ఫిర్యాదులు మూసివేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కృష్ణాజిల్లా నివాసి , సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్, దాఖలు చేసిన ఫిర్యాదులో అప్పటి అవనిగడ్డ గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రేడ్-1 వి రంగారావు , అప్పటి శానిటరీ ఇన్స్పెక్టర్ కె సుధాకరరావు జనన మరణాల రిజిస్టర్ లో అక్రమంగా మార్పులు చేసి తప్పుడు జనన తేదీలతో జన్మ ధ్రువీకర పత్రాలు జారీ చేశారని ఆరోపిస్తూ తగు చర్యల కోరుతూ లోకాయుక్త ను ఆశ్రయించారు. లోకయుక్త ఆదేశాల మేరకు సంబంధిత శాఖలు విచారణ చేపట్టాయి. పంచాయతీరాజ్ అండ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ సమర్పించిన నివేదిక ప్రకారం, శాఖాపరమైన విచారణలో వి.రంగారావు పై ఆరోపణలు ఋజువుకాగా, ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ వర్గీకరణ, నియంత్రణ మరియు ఆపిల్ నియమాలు, 1991 ప్రకారం ఆయనపై నిర్బంధ పదవి విరమణ శిక్ష విధించారు. అదేవిధంగా కృష్ణా జిల్లా కలెక్టర్ అండ్ జిల్లా మెజిస్ట్రేట్ సమర్పించిన నివేదిక ప్రకారం, కె.సుధాకర్ రావు పై కూడా ఆరోపణ రుజువు కాగా, ఆయనపై సంబంధిత ప్రభావంతో రెండు వార్షిక వేతన పెరుగుదలను నిలిపివేస్తూ ఆదేశాలను జారీ చేశారు. సమర్పించిన నివేదికలు మరియు శాఖ పరమైన చర్యలను పరిశీలించిన గౌరవ ఉపలోకయుక్త సంబంధిత అధికారులు సమగ్ర విచారణ నిర్వహించి, ఆరోపణలు నిర్ధారించి, నిబంధనలకు అనుగుణంగా తగిన క్రమశిక్షణ చర్యలు తీసుకున్నందుకు సంతృప్తి వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా పంచాయతీరాజ్ అండ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ , కృష్ణా జిల్లా కలెక్టర్ అండ్ జిల్లా మేజిస్ట్రేట్ తీసుకున్న సత్వర, బాధ్యతాయుత చర్యలను అభినందించారు. జనన -మరణాల రిజిస్ట్రేషన్ అనేది అత్యంత ప్రామ-ుఖ్యత కలిగిన చట్టపరమైన ప్రజా రికార్డ్ అని, అలాంటి రికార్డులను అక్రమంగా మార్చటం ప్రజాపాలన విశ్వసనీయతను దెబ్బ తీసే తీవ్రమైన చర్యని గౌరవ ఉపలోకయుక్త పేర్కొన్నారు. ఇటువంటి క్రమశిక్షణ చర్యలు ప్రజాసేవలో జవాబుదారీతనం, పారదర్శకత మరియు నిజాయితీ సూత్రాలను మరింత బలోపేతం చేస్తాయి అని అభిప్రాయపడ్డారు, ఈ నేపథ్యంలో సంబంధిత శాఖలు తగిన చర్యలు తీసుకున్నందున లోకాయుక్త నుండి మరింత జోక్యం అవసరం లేదని నిర్ణయించి, ఫిర్యాదును మూసివేస్తూ ఆమే ఉత్తర్వులు జారీ చేశారు.

# పారిశుధ్య పనులు పర్యవేక్షించిన జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆకుల రాధాకృష్ణ



**విస్సన్నపేట,ఆగష్టు 6 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో సత్తుపల్లి రోడ్డు సెకండ్ లైను పద్మశాలి వీధిలో పారిశుధ్య పనులను ఎన్టీఆర్ జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి ఆకుల రాధాకృష్ణ పర్యవేక్షించారు. సుదీర్ఘకాలంగా పూడి ఉన్న డ్రైనేజీలను ప్రత్యేక అధికారి ఎంపీడీవో చిన్న రాట్నాలు, డిప్యూటీ ఎంపీడీవో శివప్రసాద్ ఆదేశాలతో ఈవో హరికృష్ణ కుమార్ సారధ్యంలో యుద్ధప్రాతిపదికన సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా డ్రైనేజీ పనులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షురాలు సంబారు నాగలక్ష్మి, మాజీ ఉపసర్పంచ్ దునకా సత్యనారాయణ, సంబారు వెంకట ముత్యం దాయక వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# దోమలు బాబోయ్.. దోమలు..

## వెలగలేరు గ్రామంలో అస్తవ్యస్తంగా పారిశుధ్యం

- దోమలకు ఆవాసాలుగా మారిన డ్రైనేజీలు
- దోమల నిర్మూలన చర్యలు శూన్యం
- త్రాగునీటి ట్యాంక్ లు శుభ్రం చేయడం లేదంటు న్న వెలగలేరు గ్రామ ఎస్సీ కాలనీ వాసులు
- ఇదేనా స్వచ్ఛతా హీ సేవ అంటే.....అని ప్రశ్నిస్తున్న గ్రామస్తులు





**జి.కొండూరు,ఆగష్టు 6 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, వెలగలేరు గ్రామంలో దోమల బెడద ఎక్కువయ్యింది.రాత్రి అయితే చాలు వెలగలేరు గ్రామస్తుల అవస్థలు అంతా ఇంతా కాదు.దోమల దాడితో నిద్రలేమి రాత్రులు గడుపుతున్నారంటే అతి శయోక్తి కాదు. ఫ్యాన్లు వేసినా, ఆల్ ఔట్, గుడ్ నైట్, జెట్ కాయిన్లు వాడినా ఎలాంటి ఫలితం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిని బట్టి దోమల బెడద ఎంత ఎక్కువగా ఉందో ఇట్టే అర్ధ మవుతుంది. ముఖ్యంగా డ్రైనేజీలలో మురుగు నీరు వారాలు, నెలల తరబడి నిలువ ఉండటమేనని గ్రామస్తు లు అంటున్నారు.ముఖ్యంగా వెలగలేరు ఎస్సీ కాలనీ, శివారు గ్రామం కొల్లేటి గూడెంలో పరిశుధ్య సమస్య కారణంగా దోమల బెడద ఎక్కువగా ఉంది.కనీసం నెలకు ఒక సారైనా డ్రైనేజీల్లో పూడిక ను తొలగించి మురుగు నీరు పోయే ఏర్పాటు చేయడం వల్ల కొంత వరకు దోమల ఉధృతి తగ్గించ వచ్చని కాలనీ వాసులు, కొల్లేటి గూడెం గ్రామస్తులు వాపోతున్నారు.



**దోమల నిర్మూలన చర్యలు శూన్యం:** వెలగలేరు,శివారు గ్రామం కొల్లేటి గూడెంలో పారిశుద్ధ్యంపై దృష్టి సారించకపోగా దోమల నిర్మూలన చర్యలు శూన్యం అనే చెప్పాలి. దోమల నిర్మూలన సరిగా జరగకపోవడం వల్ల మలేరియా, డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధు లు ప్రబలే ప్రమాదం ఉంది.ప్రభుత్వాలు మరియు స్థానిక పంచాయతీ అధికారులు మురుగునీటి నిల్వలను తొలగించడం, ఫాగింగ్ చేయించడం మరియు దోమల నివారణ మందు(ఎబెట్ )ను పిచికారీ చేయడం వంటి చర్యలను కచ్చితంగా చేపట్టాలి.కానీ వెలగలేరు గ్రామ,శివారు గ్రామం కొల్లేటి గూడెంలో ఇవేమి జరగటం లేదని సాక్షాత్తు గ్రామస్తులే చెప్పడం విశేషం.

**త్రాగునీటి ట్యాంక్ లు శుభ్రం చేయడం లేదు:** వెలగలేరు గ్రామంలోని ఎస్సీ కాలనీ లో త్రాగునీటి ట్యాంక్ లు శుభ్రం చేయడం లేదంటు ఆ కాలనీ వాసులు గగ్గోలు పెడుతున్నారు. ట్యాంక్ శుభ్రపరచకపోవడంతో త్రాగునీరు దుర్వాసన వస్తున్నాయని,సన్న పురుగులు కనిపిస్తున్నాయని, దీంతో పక్కనే ఉన్న ఆర్వో ప్లాంట్ నుంచి మంచి నీరు కొని తెచ్చుకుంటు న్నామని ఎస్సీ కాలనీ వాసులు చెబుతున్నారు. మంచి నీటి ట్యాంక్ చుట్టూ పిచ్చిమొక్కలు, పచ్చగడ్డి ఏపుగా పెరిగింది.పంచాయితీ వారి దృష్టికి తీసుకు వెళ్లిన పట్టించుకోవడంలేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ లు చూస్తే అలా వదిలేశారు, ట్యాంక్ లో నీరు త్రాగేందుకు వీలు లేకుండా ఉన్నాయి, గ్రామ సమస్యలపై పట్టించుకునే నాధుడే లేడా...? అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు స్పందించి దోమల నిర్మూలన చర్యలు చేపట్టాలని, క్రమం తప్పకుండా త్రాగు నీటి ట్యాంకులు శుభ్రపరచాలని వెల్లలేరు గ్రామస్తులు కోరుతున్నారు.

# రేంజ్ రోవర్ ఎస్వీ అల్ట్రా ను ఆవిష్కరించిన రేంజ్ రోవర్




**విజయవాడ,ఆగష్టు 6 (వార్తాప్రభ) :** ప్రఖ్యాత లగ్జరీ వెహికల్ బ్రాండ్ అయినటువంటి రేంజ్ రోవర్.. విలాసవంతమైన మరియు విశిష్టతకు పరాకాష్ట అయిన రేంజ్ రోవర్ ఎస్వీ అల్ట్రాను పరిచయం చేస్తోంది. ఉన్నతమైన ఫినిషింగ్‌లను అందిస్తూ ప్రపంచంలోనే మొట్టమొదటి ఆడియో టెక్నాలజీతో మేళవించి, ఇప్పటివరకు తయారు చేసిన రేంజ్ రోవర్‌లలో ఎస్వి అల్ట్రా అత్యంత విలాసవంతమైనది మరియు సాంకేతికంగా అభివృద్ధి చేసి అందిస్తోంది. రేంజ్ రోవర్ ఎస్వి అల్ట్రాలో లీనమయ్యే ఆడియో టెక్నాలజీల శ్రేణిలో ఇప్పుడు విప్లవాత్మకమైన ఎస్వి ఎలక్ట్రోస్టాటిక్ సౌండ్ కూడా చేరింది. ఇది క్యాబిన్‌ను ఒక సంగీత కచేరీ హాల్‌గా మారుస్తుంది. దీనితో పాటు బాడీ అండ్ సోల్ సీట్స్ మరియు సెన్సరీ హాప్టిక్ ఫ్లోర్ కూడా ఉన్నాయి. ఒక వాహనంలో ఎలక్ట్రోస్టాటిక్ ఆడియో టెక్నాలజీని ఉపయోగించడం ప్రపంచంలోనే ఇదే మొదటిసారని జేఎల్ఆర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ రాజన్ అంబా అన్నారు. ఈ ఎలక్ట్రోస్టాటిక్ సౌండ్ సిస్టమ్‌లో ప్రతి సీటుకు ఒక వ్యక్తిగత ఆడిటోరియంను సృష్టించడానికి 21 తేలికపాటి థిన్ ఫిల్మ్ ట్రాన్స్‌డ్యూసర్‌లు ఉన్నాయి. ఈ 21 ఎలక్ట్రోస్టాటిక్ ప్యానెల్‌లు పునఃరూపకల్పన చేయబడిన వింగ్డ్ హెడ్ రెస్ట్ లు, సీట్‌బ్యాక్‌లు మరియు హెడ్‌లైనింగ్‌తో సహా ఇప్పటికే ఉన్న స్పీకర్ లొకేషన్‌లలో పొందుపరచబడ్డాయన్నారు. ఇవి స్థిరమైన ఆడియో ఫ్లోని, అంతరాయం లేని ఫ్రీక్వెన్సీ పరిధిని మరియు స్పష్టమైన, రంగులేని ధ్వనిని అందిస్తాయి. సాటిలేని బాస్ సపోర్ట్ ను అందించడానికి, ఈ ఎలక్ట్రోస్టాటిక్ స్పీకర్‌లకు ఇప్పటికే ఉన్న ఐదు బాస్ లౌడ్‌స్పీకర్‌లు మరియు బాడీ అండ్ సోల్ సీట్‌లు మద్దతుగా ఉన్నాయి. సహజమైన, స్పష్టమైన ఆడియోను వివరంగా మరియు కచ్చితత్వంతో ప్రసారం చేయడానికి రూపొందించబడిన ప్రతి ఎలక్ట్రోస్టాటిక్ స్పీకర్‌లో కేవలం 1ఎం ఎం మందంతో ఉండే అత్యంత తేలికైన, అత్యంత ప్రతిస్పందించే పొర ఉంటుంది. ఈ పొర, రంధ్రాలు గల రెండు లోహపు పలకల మధ్య అమర్చబడి ఉంటుంది. వాటిపై ఆడియో సిగ్నల్ ప్రసరింపజేయబడుతుంది, ఇది సాంప్రదాయ స్పీకర్ కంటే 1,000 రెట్లు వేగంగా ప్రతిస్పందిస్తుంది. ఎస్వీ ఎలక్ట్రోస్టాటిక్ సౌండ్, రేంజ్ రోవర్ యొక్క ప్రత్యేకమైన పరీక్ష మరియు అభివృద్ధి కార్యక్రమం ద్వారా కూడా వెళ్ళింది. రేంజ్ రోవర్ ఎస్వీ అల్ట్రా, టైటాన్ సిల్వర్ అనే ఒక ప్రత్యేకమైన బాహ్య ఫినిషింగ్‌ను పరిచయం చేస్తోంది. ఇది నిజమైన సన్నని అల్యూమినియం రేకులు మరియు అధునాతన పిగ్మెంట్ టెక్నాలజీని ఉపయోగించి, ద్రవ లోహం నుండి ప్రేరణ పొందిన అద్దం లాంటి నాణ్యతతో లోతైన, నిగనిగలాడే ఉపరితలాన్ని సృష్టిస్తుందన్నారు. శాటిన్ ప్లాటినం అట్లాస్ మరియు సిల్వర్ క్రోమ్ యాక్సెంట్లు బాహ్య రూపాన్ని పూర్తి చేస్తాయి, అదే సమయంలో శాటిన్ ప్లాటినం ఇన్సర్ట్‌లతో కూడిన 23 అంగుళాల అల్లాయ్ వీల్స్, కొత్త రేంజ్ రోవర్ సెంటర్ క్యాప్‌లతో కలిసి దాని ఆధిపత్య రూపాన్ని మరింత పెంచుతాయి. రేంజ్ రోవర్ ఎస్వీ యొక్క సిగ్నేచర్ గ్లాస్ వైట్ సెరామిక్ ఫినిష్, కలర్ మ్యాచ్డ్ ఆర్కిడ్ పెర్ల్ ఎస్వీ స్పీకర్లు, ఆర్కిడ్ వైట్ సీట్ బెల్ట్ లు మరియు ఎస్వీ అల్ట్రా బ్రాండెడ్ ట్రెడ్‌ప్లేట్‌లతో పాటు ఈ లైట్ థీమ్‌ను కొనసాగిస్తుందన్నారు.

# రాయవరం లో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కాగిత

**పెడన,ఆగష్టు 6 (వార్తాప్రభ) :** గూడూరు మండలం రాయవరం గ్రామపంచాయతీలో వి బి జీ రామ్ జీ నిధులతో రూ. 87.20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయం 23.94 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు సేవ కేంద్రం అలాగే రూ. 14.50 లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత వేగంగా, పారదర్శకంగా, సులభంగా అందించేందుకు గ్రామ సచివాలయ వ్యవస్థ కీలకంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. చిన్నారులకు మెరుగైన విద్యా, పోషకాహార, ఆరోగ్య సేవలు అందించేందుకు అంగన్‌వాడీ కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని, గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ప్రారంభోత్సవం అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి భవనాలను పరిశీలించి వాటి



ద్వారా గ్రామ ప్రజలకు అందనున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. గ్రామ ప్రజలు నాణ్యమైన భవనాల నిర్మాణం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పోతన స్వామినాయుడు గోపి నాగబాబు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# ఆరుతడి పంటలే శరణ్యం ఏ ఓ

## అభ్యంతరం వ్యక్తం చేసిన జడ్పీటిసి నగేష్




**పెడన,ఆగష్టు 6 (వార్తాప్రభ) :** పదిహేను సంవత్సరాల తర్వాత మరోసారి ఏర్పడిన ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి జెన్నీ అన్నారు. మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం గురువారం నాడు మండల పరిషత్తు కార్యాలయంలో జరిగింది. ఎంపీపీ రాజులపాటి వాణి అధ్యక్షతన జరిగిన ఈ పాలకవర్గం చివరి సమావేశంలో ఏ వో శాఖాపరంగా మాట్లాడారు. జడ్పీటిసి నగేష్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఆరుతడి పంటలకు అవకాశం లేదని అన్నారు. వర్ష భావం వల్ల సాగునీరు సక్రమంగా అందక రైతుల ఇబ్బందులు పడుతున్న పరిస్థితి వాస్తవమేనన్నారు. అయితే మరో వారం రోజుల్లో పరిస్థితి మెరుగుపడే అవకాశం ఉందన్న ఆశాభావాన్ని నగేష్ వ్యక్తం చేశారు. 2027 నాటికల్లా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని చెప్పారు.ఇరిగేషన్ ఏ ఈ లక్ష్మీ తులసి మాట్లాడుతూ పట్టిసీమ నుంచి మాత్రమే నీటి సరఫరా జరుగుతుందన్నారు.సబ్ సెంటర్స్ లలో రోగులగు మందులు సక్రమంగా అందడం లేదని నందమూరు ఎంపీటీసీ బొల్లా అన్నారు అన్నారు. హౌసింగ్ ఏవి మాట్లాడుతూ త్వరలోనే 400 గృహాలకు అనుమతులు లభిస్తాయి అన్నారు. గ్రామాల్లో పనులు నిర్వహించేందుకు పంచాయతీ తీర్మానాలు ఇవ్వడంలేదని ఎంపీపీ వాణి సభ దృష్టికి తీసుకువచ్చారు. తమ కాల పరిమితి పూర్తయిన తర్వాతే తీర్మానాలు ఇస్తారా అని అధికారులను ప్రశ్నించారు. ఈ సమావేశంఎంపీడీఓ కటకం శివప్రసాద్ లో ఎంపీటీసీలు అంకెం గిరిబాబు గంధం విజయలక్ష్మి బొడ్డు గురునాదం తహశీల్దార్ ఎం ఈ ఓ పంచాయతీల కార్యదర్శిలు పాల్గొన్నారు

# నేతాజీనగర్ సమస్యలు పరిష్కరించండి

## ---ఎమ్మెల్యే, సిఎంసీ కమిషనర్‌కు బేరి రామచందర్ యాదవ్ వినతి



**శేరిలింగంపల్లి,ఆగష్టు 6 (వార్తాప్రభ) :** గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల నేతాజీనగర్ కాలనీలో నెలకొన్న ప్రధాన సమస్యలపై గుల్మోర్ పార్క్ అధ్యక్షులు షేక్ ఖాసిం, నేతాజీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బేరి రాంచందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు, సిఎంసీ కమిషనర్ జి.సృజనకు వినతిపత్రం అందజేశారు. నల్లగండ్ల చెరువు వైపు దారి కల్పించడం, చెరువు వాకింగ్ ట్రాక్‌ను కాలనీ ప్రజలకు అందుబాటులోకి తేవడం, పార్క్ అభివృద్ధి, పిల్లల ఆటస్థలం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధిలైట్లు, మంచినీటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. సమస్యలపై ఎమ్మెల్యే, కమిషనర్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాయుడు, కే నరసింహ యాదవ్, అన్నదొర, గణేష్ నాయక్, రాజు నాయక్, విట్టల్ నాయక్, మణికంఠ, బుడగ జంగాల లక్ష్మణ్, గుల్మోర్ పార్క్ అసోసియేషన్ సభ్యులు, వివిధ పార్క్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు, యువజన నాయకులు, మహిళా సంఘాల నాయకురాళ్లు పాల్గొని కాలనీలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

# పోస్ట్‌ఆఫీస్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## - ఏ .ఎస్ .పి , బి షణ్ముఖరావు



**నూజివీడు,ఆగష్టు 6 (వార్తాప్రభ) :** భారత ప్రభుత్వం పోస్ట్ ఆఫీస్ ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నూజివీడు ఏఎస్పి బి.షణ్ముఖరావు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ లాజిస్టిక్స్ కొరియర్ ద్వారా ఇతర దేశాలకు లెటర్లు, పార్సెల్సు ను అతి తక్కువ ఖర్చుతో పంపించవచ్చన్నారు. ఐ.పి పి.బి బ్యాంకు ద్వారా కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలకు అందజేసే సంక్షేమ పథకాలను ఈ ఖాతా ద్వారా జమ చేయడం జరుగుతుందన్నారు. ఆధార్ అనుసంధానం ద్వారా ఏ బ్యాంకు ఖాతాలో నగదు ఉన్నప్పటికీ పోస్ట్ ఆఫీస్ బ్యాంకు ద్వారా తమ సొంత ఊర్లోనే డబ్బులు పొందవచ్చు అన్నారు. రూ. 550 చెల్లిస్తే ఏడాది పాటు రూ. 10 లక్షలు, ప్రమాద బీమా పొందవచ్చు అన్నారు. సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా ఆడపిల్లలకు పొదుపు ఖాతా పొందవచ్చు అన్నారు. వారి చదువు, వివాహ సమయంలో ఆర్థిక లాభం కలుగుతుందన్నారు. పి .ఎల్. ఐ, ఆర్. పి. ఎల్ .ఐ వంటి ఇన్సూరెన్స్ పథకాలు సామాన్య ప్రజలకు, విద్యావంతులకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. వృద్ధులకు అత్యధిక వడ్డీ ప్రయోజనాన్ని కల్పించే సీనియర్ సిటిజన్ పథకం ఉందన్నారు. రూ .500 తో, ఎస్. బి ఖాతా ప్రారంభించి పోస్ట్ ఆఫీస్ లో అన్ని రకాల సేవలు పొందవచ్చు అన్నారు. మహిళల కోసం మహిళా సమాన్ వృద్ధి యోజన పథకం ఉందని దీనివలన వారికి ఎంతో ప్రయోజనం ఉందన్నారు. వివరాల కోసం సమీపంలో ఉన్న పోస్ట్ ఆఫీస్ కి వెళ్లి సంప్రదించవచ్చు అన్నారు.

# చంద్రగూడెం స్వర్ణ పంచాయితీలో కాంట్రాక్టు సిబ్బంది ఆకలి కేకలు

## జీతాలకోసం ఎదురు చూపు....!

- 8 నెలలుగా జీతాలు అందక మదన పడుతున్న పారిశుద్ధ్య కార్మికులు,
- 10 నెలలుగా వేతనాలు అందక ఇబ్బంది పడుతున్న టాప్ వర్కర్స్
- అప్పులు చేసి కుటుంబాలను పోషించు కుంటున్న పారిశుద్ధ్య, టాప్ వర్కర్స్
- ఆదుకోవాలని ప్రభుత్వానికి మొరపెట్టు కుంటున్న కాంట్రాక్టు సిబ్బంది,టాప్ వర్కర్స్
- వేతనాలు చెల్లించాలని ఎంపీడివో కి వినతిపత్రం అందజేసిన సింబంది





**మైలవరం (చంద్రగూడెం),ఆగష్టు 6 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా, మైలవరం మండల పరిధిలోని చంద్రగూడెం స్వర్ణ పంచాయతీలో పనిచేస్తున్న కాంట్రాక్టు సిబ్బందికి 8 నెలలు,టాప్ వర్కర్స్ కి 10 నెలలుగా జీతాలు అందక అవస్థలు పడుతు న్నారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో పారిశుద్ధ్య కార్మికులు కీలక పాత్ర పోషిసు న్నారు.ఇంటింటికి తిరిగి తడి చెత్త పొడి చెత్తను సేకరించడంతో పాటు గ్రామాలలో కంపు కొడుతున్న డ్రైనేజీలను శుభ్రపరచడం వంటి పనులు చేస్తుంటారు.ఈ పనులు అంద రూ చేయలేరు.వీరు చేస్తున్న పనులకు తగిన వేతనాలు లేవు.అయినా చాలీచాలని జీతాలతో కాలం వెల్లదీస్తున్నారు. మరోవైపు రాష్ట్రప్రభుత్వం పంచాయితీకి వచ్చే నిధుల్లో నుంచి ముందుగా పారిశుద్ధ్య కార్మికుల కు వేతనాలు చెల్లించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ కొన్ని గ్రామ పంచాయతీలలో సంబంధిత శాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా కాంట్రాక్ట్ కార్మికులకు నెలల తరబడి జీతాలు అందటం లేదు.దీంతో పారిశుద్ధ్య, టాప్ వర్కర్స్ ఎక్కువ వడ్డీలకు అప్పులు చేసి కుటుంబాలను పోషించు కునే పరిస్థితి నెలకొంది.వేతనాలు అందక తమ పిల్లలకు మూడు పూటలా సరైన ఆహారం కూడా అందించలేని పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధి కారులు స్పందించి తక్షణమే జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని చంద్రగూడెం గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు, టాప్ వర్కర్స్ కోరుతున్నారు.

స్వర్ణ పంచాయతీలుగా చెప్పుకుంటున్న గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు సిబ్బంది, టాప్ వర్కర్స్ ఆకలి కేకలు పెడుతున్నా రు.వీరికి నెలలు తరబడి వేతనాలు అందక కుటుంబాలు పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకుంది.జీతాల కోసం నెలల తరబడి ఎదురు చూస్తున్నారు.ఇంటిలో పూటగడవటమే కష్టంగా మారడంతో వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయించి కుటుంబాలను పోషించుకునే పరిస్థితి.వీరు జీతాల కోసంఎదురు చూడని రోజులేదని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.

**సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో ఎంపీడివో కి వినతిపత్రం అందజేత :** మైలవరం మండలం చంద్రగూడెం గ్రామ పంచాయతీలో కాంట్రాక్టు కార్మికులకు, టాప్ వర్కర్స్ కి తక్షణమే వేతనాలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ సుధాకర్ ఆధ్వర్యంలో టాప్ వర్కర్స్ స్థానిక ఎంపీడివో మౌనిక ను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు.

**వేతనాల విషయమై జిల్లా కలెక్టర్ ని కలిసి వారం రోజులైనా ఉన్నతాధికారులు స్పందించక పోవడం బాధాకరం :సిహెచ్.సుధాకర్**

జూలై 30వ తేదీ జిల్లా వ్యాప్తంగా పంచాయతీ కార్మికుల సమస్యలపై జరిగిన ధర్నా సందర్భంగా మైలవరం మండలంలో పెండింగ్లో ఉన్న గ్రామ పంచాయతీ కాంట్రాక్టు సిబ్బంది వేతనాల విషయమై జిల్లా కలెక్టర్ కి,డిఆర్ఓ కి వినతి పత్రాలు అందజేయడం జరిగిందని, వారం రోజులు గడుస్తున్నా కార్మికుల వేతనాలపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించకపోవడం బాధాకరం అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్ కార్మికుల జీతాలపై తక్షణమే స్పందించా లని సుధాకర్ డిమాండ్ చేశారు.10 నెలలు వేతనాలు లేకుండా కార్మికుల కుటుంబాలు ఎలా గడుస్తాయని ప్రశ్నించారు.సోమవారం నాటికి పూర్తి జీతాలు చెల్లించకపోతే సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీను, విద్యార్థి సంఘ నాయకుడు అనిల్, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188